కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : శుక్రవారం, 24 మే 2024

సంపుటి: 14, సంచిక: 49, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

వైభవంగా స్వామివారికి రథోత్సవం



తిరుమల మే 23(నిఘా న్యూస్): శ్రీ గోవింద రాజస్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన గురువారం ఉదయం ఆలయ అధికారులు అంగరంగ వైభవంగా స్వామివారికి రథోత్సవం నిర్వహించారు. రథోత్సవం కర్ణాల వీధి, బేరి వీధి, గాంధీ రోడ్డు విరీదుగా తిరిగి ఆలయ రథమండపం వరకు సాగింది. ఈ ఉత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు గోవిందనామస్మరణతో రథాన్ని లాగారు. అలాగే 10గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనాన్ని నిర్వహించారు. తిరుపతి శ్రీ మిగతా2లో..

బిజెపి నోటీసులపై...హజారీబాగ్ ఎంపీ జయంత్ సిన్హా స్పందన

రాంచీ మే 23(నిఘా న్యూస్): ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదంటూ పార్టీ ఇచ్చిన షోక్ నోటీసుపై బీజేపీ సీనియర్ నేత, హజారీ బాగ్ ఎంపీ జయంత్ సిన్హా స్పందించారు. షోకాజ్ నోటీసు చూసి ఆశ్చర్యపోయానన్నారు. ప్రస్తుత మిగతా2లో..

కేటీఆర్... కంట్రోల్‌లో ఉండు

కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ అప్పుల ఖజానా మాత్రమే ఇచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నోరు అదుపులో పెట్టుకోవాలంటూ కేటీఆర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరోసారి తమ ముఖ్యమంత్రి రేవంత్‌ని తిడితే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.

రేవంత్ రెడ్డిని తిడితే పరిస్థితి తీవ్రంగా ఉంటుంది

జూన్ ఐదు తరవాత భారాసా దుకాణం బంద్

కార్యకర్తలే పార్టీ నేతలపై తిరగబడతారు

ఎమ్మెల్సీ కవితపై ఎనిమిది వేల పేజీల ఛార్జిషీట్

సిరిసిల్లలో కేటీఆర్ పొట్టగొట్టి ఎమ్మెల్యే అయ్యారు

మేడిగడ్డ మాదిరిగానే బిఆర్ఎస్ కూలిపోవడం ఖాయం

మంత్రి కోమటిరెడ్డి ఘాటు విమర్శలు

హైదరాబాద్ మే 23 (నిఘా న్యూస్): ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే జూన్ 5 తర్వాత భారాస దుకాణం మూతపడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం భారాస నేతలను ఆ పార్టీ కార్యకర్తలే వెంటపడి కొడతారన్నారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సంపదనంతా దోచుకున్నది చాలక కేసీఆర్ కుటుంబం దిల్లీకి వెళ్లింది. అవినీతి చేయకుండానే భారాస ఎమ్మెల్సీ కవితపై 8 వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పుల ఖజానా మాత్రమే ఇచ్చారని మండిపడ్డారు. ఇకపోతే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నోరు అదుపులో పెట్టుకోవాలంటూ కేటీఆర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరోసారి తమ ముఖ్యమంత్రి రేవంత్‌ని తిడితే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. కేటీఆర్ బచ్చా అని.. తండ్రి పేరు చెప్పుకుని మంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. కానీ, రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా గెలిచి లీడర్ అయ్యారని పేర్కొన్నారు. రేవంత్ మిగతా2లో..

దేశాన్ని విభజించి రెండు... ముస్లిం దేశాలను సృష్టించిన కాంగ్రెస్

ముస్లిం చొర బాటుదారుల ఓబీసీ సర్టిఫికేట్లు రద్దు

హైకోర్టు తీర్పును గౌరవించని బెంగాల్ ముఖ్యమంత్రి

ముస్లింల ఓటు కోసం కూటమి తహతహ

దళితుల రిజర్వేషన్లు యథాతథం

హర్యానా ప్రచరాంలో ప్రధాని మోడీ

చండీఘడ్ మే 23(నిఘా న్యూస్): భారత్‌ను విభజించి రెండు ముస్లిం దేశాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అంటూ ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ముస్లిం ఓటు బ్యాంక్ కోసం ఇండియా కూటమి తహతహ లాడుతోందన్నారు. అయితే దళితులు, గిరిజనలు రిజర్వేషన్లు యథాతథంగా ఉంటాయని, తన ప్రాణం ఉన్నంత వరకు వాటిని ఎవరూ లాగేసుకోలేరని అన్నారు. హర్యానా ప్రచరాంలో ప్రధాని మోడీ ఉద్వేగ ప్రసంగం చేశారు. తాను జీవించి ఉన్నంత వరకు దళితులు, గిరిజనుల రిజర్వేషన్లను ఎవరూ లాక్కోలేరని ప్రధాని మోడీ అన్నారు. రాజ్యాంగం కల్పించిన వారి హక్కులపై దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. హర్యానాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ రిజర్వేషన్లపై సంచలన వ్యాఖ్యలు మిగతా2లో..

నటి హేమ బ్లడ్‌లో డ్రగ్స్ నమూనాలు

డ్రగ్స్ టెస్ట్‌లో అడ్డంగా దొరికిన నటి హేమ

హేమతో పాటు డ్రగ్స్ టెస్ట్‌లో మొత్తం 86 మందికి పాజిటివ్

02

ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

ఏడుకు చేరిన మృతుల సంఖ్య

భారీగా ఆయుధాలు స్వాధీనం

హైదరాబాద్,మే 23((నిఘా న్యూస్): ఛత్తీస్‌గఢ్ అడవులు మరోసారి కాల్పులతో దద్దరిల్లాయి. మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా, నారాయణపూర్ జిల్లా సరిహద్ద ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సలైట్లు మరణించారు. భారీగా ఆయుధాలను మిగతా2లో..

ప్రజ్వల్..వెంటనే పోలీసులకు లొంగిపో

న్యాయ ప్రక్రియను ఎదుర్కోవాల్సిందే

ఇది నా ఆర్డర్: మాజీ ప్రధాని దేవెగౌడ

బెంగళూరు మే23 (నిఘా న్యూస్): రాసలీల వీడియోల్లో అడ్డంగా దొరికిపోయిన తన మనవడు, హాసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ వెంటనే భారత్ తిరిగి వచ్చి.. పోలీసులకు మిగతా2లో..

ప్రధాని మోడీ ప్రచారాలపై ఇసి మౌనం

రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలి

సిపిఐ నేత నారాయణ విమర్శలు

అమరావతి మే 23 (నిఘా న్యూస్): ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నప్పటికీ.. ఎన్నికల కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిపిఐ నేత నారాయణ ప్రశ్నించారు. మోదీకి అనుకూలంగా ఎన్నికల ప్రణాళికలను సిద్ధం చేశారని నారాయణ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీపై సంచలన సీఐపీ నేత నారాయణ ఆరోపణలు చేశారు. పొలిటికల్ ప్రచారంపై ఎన్నికల కమిషన్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మిగతా2లో..

నత్తనడకన ధాన్యం సేకరణ

ఎన్నికలపై ఉన్న ధ్యాస ధాన్యం కొనుగోళ్లపై ఏదీ

బీబీనగర్‌లో ఐకెపి కేంద్రాలు పరిశీలించిన కిషన్ రెడ్డి

భువనగిరి మే 23 (నిఘా న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డికి రైతులకంటే ఎన్నికలే ముఖ్యంగా మారాయని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఐకేపీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవని, 45 రోజులుగా ధాన్యం కొనుగోలు పక్రియ వేగంగా జరగడం లేదని ఆరోపించారు. భువనగిరి నియోజకవర్గం బీబీనగర్ మండలంలోని రాఘవపూర్, రుద్రవెల్లి గ్రామాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను కేంద్రమంత్రి గురువారం సందర్శించారు. కొనుగోళ్ల తీరుతోపాటు పీఏసీఎస్ కేంద్రంలో ధాన్యం కుప్పలను పరిశీలించారు. కొనుగోలు ఆలస్యం కావడానికి గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ పక్రియ నత్తనడకన సాగుతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మిగతా2లో..

కెమికల్ ఫ్యాక్టరీలో మంటలు ఏడుగురి దుర్మరణం



ముంబై మే 23(నిఘా న్యూస్): మహారాష్ట్రలో ఓ కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్ర ఫోమాదం జరిగింది. థానే జిల్లా డోంబివిలిలో గల ఫ్యాక్టరీలో మంటలు ఎగసి పడ్డాయి. ఫ్యాక్టరీలో గల నాలుగు బాయిలర్లు పేలడంతో ప్రమాదం జరిగింది. మంటలు అంటుకోవడంతో ఫ్యాక్టరీలో నిల్వ ఉన్న రసాయనాలకు అంటుకున్నాయి. దాంతో మిగతా2లో..

జూన్5 వరకు పిన్నెల్లిపై చర్యలు తీసుకోవద్దు

ఎమ్మెల్యే పిన్నెల్లికి భారీ ఊరట

పిన్నెల్లి సహా ఇతర అభ్యర్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దు

ఈవీఎం ధ్వంసం కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి, మే23 (నిఘా న్యూస్): జూన్ 5వ తేదీ వరకు మాచర్ల వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఏపీ హైకోర్టు ఆదేశించింది. పోలింగ్ రోజు ఈవీఎంను ధ్వంసం చేసిన కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న పిన్నెల్లి గురువారం ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం పిన్నెల్లి సహా ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా హైకోర్టు కొన్ని షరతులు విధించింది. పిటిషనర్లు దర్యాప్తును, సాక్షులను మిగతా2లో..

కేటీఆర్... కంట్రోల్‌లో ఉండు

(మొదటిపేజీ తరువాయి)

వయసులో పోలిస్తే కేటీఆర్ చిన్న పిల్లాడు అని వ్యాఖ్యానించారు. సిరిసిల్లలో కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టి కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యాడని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల రిజల్ట్స్ తరువాత బీఆర్ఎస్ భూస్థాపితం అవడం ఖాయం అని అన్నారు. మేడిగడ్డ మాదిరిగానే బీఆర్ఎస్ పార్టీ కూలిపోవడం ఖాయం అన్నారు. కేసీఆర్ కూతురు కవిత చేసిన పనికి రాష్ట్రం పరువు పోతోందని వ్యాఖ్యానించారు. 5వ తేదీ నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలే కేటీఆర్, హరీష్ రావుని తరిమి కొడుతారని అన్నారు. నందినగర్ నుండి కారులో న్యూటల్‌లో వెళ్లినా అసెంబ్లీకి చేరుకోవచ్చునని.. కట్టే పట్టుకొని అసెంబ్లీకి రాలేదు కానీ, బీజేపీ కోసం కెసిఆర్ బస్సులో తిరిగారని కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. అసలు తెలంగాణ కోసం కొట్లాడింది తామేనని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి రెండు మూడు స్థానాల్లో డిపాజిట్ వస్తుందని.. అన్ని స్థానాల్లో ఓడిపోతుందని మంత్రి కోమటిరెడ్డి జోస్యం చెప్పారు. 12 రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ లేకుండా పోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి లీడర్, క్యాడర్ లేకుండా పోతారని అన్నారు. 5వ తేది తర్వాత తెలంగాణ భవన్‌కి తాళం వేసుకోవాల్సి వస్తుందన్నారు. కవితకు బెయిల్ రావట్లేదని కేటీఆర్ పూర్తిగా ఫ్రస్ట్రేషన్‌లోకి వెళ్లారని.. అందుకే ఇష్టారీతిన తమ

ప్రభుత్వంపై కారుకూతలు కూస్తున్నారంటూ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నందుకు మా రేవంత్‌ని తిడుతున్నావా 500 రూపాయలకు సిలిండర్, ఉచిత విద్యుత్ ఇవ్వడమే మేం చేస్తున్న పాపమా హాస్టల్స్, పేదవారికి ఇచ్చే ఉచిత బియ్యం పూర్తిగా సన్నబియ్యం ఇద్దామనుకోవడం తప్పా? మేం ఇచ్చిన నోటిఫికేషన్ కాంగ్రెస్ క్లెయిమ్ చేసుకుంటుంది అంటున్నావు. మరి విరీరే ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. మా ముందు చూపుతోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగింది. కేసీఆర్ చేసిన పనికి మూడు డ్యాములు కొట్టుకొని పోయే ప్రమాదం ఉందని నిపుణులు చెప్తున్నారు. కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయలు వృధా చేశారు. వైన్ షాపుల పేరు విరీద కేసీఆర్ నాన్ రిఫండబుల్ పైసలు గుంజిండు. ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్నాం. మల్లన్నపై కేసులు ఉన్నాయని అంటున్నావు. విరీ చెల్లిపై 8000 పేజీల ఛార్జ్ షీట్ పై ఏమంటావ్ కేటీఆర్? మహేశ్వర్ రెడ్డి ఏం పైరవీ చేసుకొని పదవి తెచ్చుకున్నారు? ఆయన పేరు పలకాలంటే సిగ్గుగా ఉంది?' అని కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. తెలంగాణ బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. ఈ డిపార్ట్‌మెంట్‌కి వెళ్లినా మహేశ్వర్ రెడ్డి ఆర్టీఐ అప్లికేషన్లే ఉంటున్నాయని అన్నారు. బ్లాక్ మెయిల్ చేసి పైసలు సంపాదించాలని మహేశ్వర్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. ఆర్టీఐలు కోరుతున్న మహేశ్వర్ రెడ్డి.. నిర్మల్ నియోజకవర్గానికి ఏం కావాలని ఒక్కసారైనా అడిగారా? అని మంత్రి ప్రశ్నించారు. ఇకపోతే జిల్లాల్లో మున్సిపాలిటీల అనుమతులు లేకుండానే భారాస కార్యాలయాలు నిర్మించారు. ప్రభుత్వ ఆస్పత్రుల భవనాలు 14 అంతస్తులు మించరాదని నిబంధనలు చెబుతున్నాయి. ఎల్బీనగర్ ఆస్పత్రి స్థలానికి ఎన్‌వోసీ లేకుండా నిర్మాణం చేపట్టారు. అందెశ్రీ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాలని గత ప్రభుత్వాన్ని కోరాం. ఆడిటోరియానికి కాళోజీ పేరు పెట్టాలంటే పెట్టలేదు. నల్గొండ జిల్లాకు ఎస్ఎల్‌బీసీ సొరంగం మంజూరు చేయిస్తే.. భారాస ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శలు చేశారు. ఇచ్చిన హామీలను ప్రాధాన్య క్రమంలో నెరవేర్చుకుంటూ వెళ్తున్నామని, వేసవిలో వడగళ్ల వాన కారణంగా పంటనష్టం జరిగితే రైతులకు రూ.1500 కోట్ల పరిహారం చెల్లించినట్లు వెల్లడించారు.

ప్రధాని మోడీ ప్రచారాలపై ఇసి మౌనం

(మొదటిపేజీ తరువాయి)

మోదీ.. బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో రాజాసింగ్ ఉత్తరప్రదేశ్ నుంచి బుల్డోజర్లు వస్తాయని అన్నారని.. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాంటి భాషనే మాట్లాడుతున్నారని విమర్శించారు నారాయణ. రాజ్యాంగాన్ని కూల్చడానికి బుల్డోజర్లతో నరేంద్ర మోడీ దాడి చేస్తున్నారంటూ తీవ్రపదజాలంతో విరుచుకుపడ్డారు.ఢిల్లీలో కేజీవ్రాల్‌ను చూసి మోదీ భయపడు తున్నారని అందుకే ఆయన్ను జైల్లో వేయించారని సీపీఐ నేత ఆరోపించారు. కక్షపూరితంగా, అప్రజాస్వామికంగా ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేస్తున్నారని దుయ్యబట్టారు. భయంతోనే ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను జైల్లో పెట్టిస్తున్నారని నారాయణ ఆరోపించారు. బీజేపీకి 400 సీట్లు వస్తాయని ప్రచారం చేస్తున్నారని.. ఆ పార్టీకి 400 సీట్లు ఎక్కడి నుంచి వస్తాయని నారాయణ ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్లే బీజేపీ బలపడుతుందన్నారు. మోదీకి అనుకూలంగా ఉండే టీవీలోనే ఈసారి బీజేపీ 320 స్థానాలకు పైగా గెలుస్తారని చెబుతున్నారన్నారు. మోదీ ప్రభుత్వం పోవాలని దేశ వ్యాప్తంగా ప్రజల బలంగా కోరుకుంటు న్నట్లు నారాయణ చెప్పారు. దేశంలో అవినీతి లేదని ప్రధాని మోదీ చెబుతున్నారని.. కానీ, అన్నింట్లో అవినీతి రాజ్యమేలుతోందని నారాయణ ఆరోపించారు. గుజరాత్‌లో నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అదానీ ఒక గంజాయి స్మగ్లర్ అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు నారాయణ. అదాని లాంటి వాళ్లకు కృత్రిమ లాభాలు సృష్టిస్తున్నారని అన్నారు. నేర సామ్రాజ్యానికి ప్రధాని మోదీ వెన్నుదన్నుగా ఉన్నారంటూ నారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంగా ఉన్నతాధికారులను మార్చారు గానీ.. కిందిస్థాయిలో మొత్తం వైసీపీ సామ్రాజ్యమే ఉందని సీపీఐ నాయకుడు నారాయణ వ్యాఖ్యానించారు. ఎన్నికల తరువాత గొడవలు జరుగుతుంటే ముఖ్య నాయకులు విదేశాలకు వెళ్లిపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. వీరి ప్రవర్తన పూర్తిగా బాధ్యతారహితంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలు అన్నీ తారుమారుగా ఉంటాయని.. ముఖ్యమంత్రి ఎవరు కావాలనేది మోడీ డిసైడ్ చేస్తారని అన్నారు.

కెమికల్ ఫ్యాక్టరీలో మంటలు ఏడుగురి దుర్మరణం

(మొదటిపేజీ తరువాయి)

భారీగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించినట్టు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే ఫ్యాక్టరీలో ఉన్న కొందరిని రక్షించారు. ప్రమాదంలో ఏడుగురు చనిపోయారు. 48 మందికి గాయాలు అయ్యాయి. 10 ఫైరింజన్లతో మంటలను ఆర్పుతున్నాయి. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు నాలుగు గంటల సమయం పట్టొచ్చని అగ్నిమాపక సిబ్బంది చెబుతున్నారు.

వైభవంగా స్వామివారికి రథోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

గోవిందరాజస్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు ఈ నెల 15వ తేదీ సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. కాగా విశాఖ శారదపీఠం పీఠాధిపతి స్వరూపానంద స్వామి.. తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన విరీడియాతో మాట్లాడుతూ.. ఈ సంవత్సరం చాలా అద్భుతాలు జరుతాయన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని స్వామి వారిని ప్రార్థించానని స్వరూపానంద స్వామి తెలిపారు.

నత్తనడకన ధాన్యం సేకరణ

(మొదటిపేజీ తరువాయి)

విఫలమైంది. గతంలో ఈ విషయంలో భారాస మోసం చేసింది. అదే దారిలో హస్తం పార్టీ నడుస్తోంది. రైతుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరి' అన్నారు. దొడ్డు వడ్లు సాగు చేస్తే బోనస్ ఇవ్వబోమని ఇప్పుడు రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అన్నదాతలకు రుణమాఫీ లేదు బోనస్ లేదు. కాంగ్రెస్ సర్కారు తీరుతో బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. దేవుడి విరీద ఒట్టు పెడితే వ్యవసాయదారులకు న్యాయం జరగదు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రతి గింజ కొనడానికి సిద్ధంగా ఉంది' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రైతుల్లో వ్యతిరేకతను మూటగట్టుకునేందుకు భారాసకు పదేళ్లు పడితే కాంగ్రెస్‌కు 5 నెలలే పట్టింది. దొడ్డు వడ్ల రైతులకు అన్యాయం చేస్తే భాజపా సహించదు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలి. రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి. బ్యాంకర్లు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హావిరీని కాంగ్రెస్ నెరవేర్చలేదు. కానీ, ఆ పార్టీ నేతలు దిల్లీకి సూట్‌కేస్‌లు మోసుకెళ్తున్నారు. ఇచ్చిన హావిరీలు అమలు చేయకపోతే గద్దె దిగాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డి వెంట భాజపా జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, భాజాపా ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కిసాన్ మోర్చా నాయకులు గోలీ మధుసూదన్ రెడ్డి, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పడమటి జగన్మోహన్ రెడ్డి, ఎన్నం శివకుమార్, తదితరులు ఉన్నారు.

బిజెపి నోటీసులపై...హజారీబాగ్ ఎంపీ జయంత్ సిన్హా స్పందన

(మొదటిపేజీ తరువాయి)

లోక్‌సభ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయలేదని, ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదో వివరణ అడుగుతూ బీజేపీ జార్ఖండ్ ప్రధాన కార్యదర్శి ఆదిత్య సాహు షోకాజ్ నోటీసు జారీ చేశారన్నారు. వ్యక్తిగత కారణాత రీత్యా తాను విదేశాల్లో ఉండటంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఉపయోగించుకున్నట్లు ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు. షోకాజ్ నోటీసుపై రెండు పేజీల వివరణతో కూడిన లేఖను జయంత్ సిన్హా అందజేశారు. షోకాజ్ నోటీసు చూడగానే తాను షాకయ్యానని.. ఆ లేఖ విరీడియాలో ప్రత్యక్షమవ్వడంతో మరింత ఆశ్చర్యానికి గురయ్యానని సిన్హా తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయబోనని తాను ఈ ఏడాది మార్చి2న ప్రకటించిన విషయాన్ని లేఖలో పొందుపర్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో మాట్లాడిన తర్వాత ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. హజారీబాగ్ అభ్యర్థిగా పార్టీ మనీష్ జైస్వాల్‌ను ప్రకటించిందని, మార్చి8న ఆయనకు తాను అభినందనలు తెలిపడం ద్వారా ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపానన్నారు. తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పార్టీ భావించి ఉంటే తనను సంప్రదించి ఉండేవారని, జార్ఖండ్‌కు చెందిన పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే లేదా పార్టీ ముఖ్య నాయకులు ఎవరూ తనను సంప్రదించలేదని సిన్హా లేఖలో తెలిపారు. పార్టీ బహిరంగ సభలు లేదా సంస్థాగత సమావేశాలకు తనను పిలవలేదన్నారు. లోక్‌సభ స్పీకర్‌కు సమాచారం ఇచ్చిన తర్వాత వ్యక్తిగత పనుల కారణంగా మే10వ తేదీన విదేశాలకు వెళ్లానని జయంత్ సిన్హా స్పష్టం చేశారు. పార్టీ తనను ఎలాంటి కార్యక్రమాలకు పిలవక పోవడంతో తన అవసరం లేదని పించిందన్నారు. విదేశాలకు వెళ్లే ముందు తాను పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. తాను ఓటు వేయలేదని ఆరోపించడం సరికాదన్నారు. పార్టీలో తన బాధ్యతలను ఎంతో నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించానని. అలాగే తన పనితీరుకు ఎన్నోసార్లు ప్రశంసలు లభించిన విషయాన్ని లేఖలో సిన్హా గుర్తుచేశారు. తనకు పార్టీ అందించిన షోకాజ్ నోటీసుపై విరీడియాలో ప్రచారం కావడం నిరాశపర్చిందన్నారు. ఈ లేఖను బహిరంగ పర్చడం తన దృష్టిలో సరికాదన్నారు. ఇటువంటి వైఖరి అంకితభావంతో పనిచేసే పార్టీ కార్యకర్తలను నిరాశపరచడమే అవుతుందన్నారు. పార్టీ కోసం విధేయతతో పనిచేసే తనను కావాలని టార్గెట్ చేసినట్లు కనిపిస్తోందని సిన్హా తన వివరణలో పేర్కొన్నారు.

జూన్5 వరకు పిన్నెల్లిపై చర్యలు తీసుకోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభావితం చేయకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది. జూన్ 5 ఉదయం 10 గంటల వరకు వారిపై ఏటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఏపీ హైకోర్టులో విచారణ కొనసాగింది. ఎమ్మెల్యే పిన్నెల్లిపై ఏడేళ్ళ శిక్ష లోపు సెక్షన్లు నమోదు అయ్యాయని.. ఇలాంటి పరిస్థితుల్లో నిందితుడు నీ టచ్ చేయవద్దని సుప్రీం కోర్టు క్లియర్ గా చెప్పిందని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తరపు లాయర్ వాదించారు. కానీ ఇవాళ రాత్రి లేదా రేపు ఉదయం లోపు పిన్నెల్లి నీ అరెస్ట్ చేసేందుకు ఎనిమిది పోలీస్ బృందాలు పని చేయటం సరికాదన్నారు. సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పులు ఆదేశాలు ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం అరెస్ట్ చేయాలని ఆదేశాలు ఎలా ఇస్తుందని లాయర్ ప్రశ్నించారు. పిన్నెల్లి కుటుంబ సభ్యులను కూడా ఇబ్బంది పెడుతారని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థిగా ఉన్న వ్యక్తిని అరెస్ట్ చేస్తే కౌంటింగ్ ప్రక్రియ ఎలా పర్యవేక్షణ చేస్తారన్నారు. పోలింగ్ తర్వాత జరిగిన అల్లర్లలో నమోదైన కేసుల్లో నిందితులుగా ఉన్న వేర్వేరు రాజకీయ పార్టీల అభ్యర్థుల తరపు ముందస్తు బెయిల్ పిటిషన్లు మీద కూడా హైకోర్టు విచారణ చేపట్టింది. కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసిన జేసీ అస్మిత్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పిన్నెల్లి ఇతర నేతలున్నారు.

జూన్ 4 కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషనర్

వాదనలు వినిపించారు. వారు కౌంటింగ్ ప్రక్రియకు అందుబాటులో లేకపోతే ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉంటాయని వారు వాదించారు. పోలింగ్ తర్వాతే అల్లర్లు జరిగాయని కౌంటింగ్ సమయంలో కూడా వీళ్ళు ఉంటే మళ్ళీ ఇబ్బందని పీపీ పేర్కొన్నారు. 1950 నుంచి ఇప్పటి వరకు కౌంటింగ్ ప్రక్రియలో ఎప్పుడు ఇబ్బందులు అల్లర్లు చెలరేగలేదని చెప్పిన పిటిషనర్ న్యాయవాదులు.. జూన్ 4 వరకు కోర్టు నుంచి మధ్యంతర ముందస్తు బెయిల్ ఇచ్చి తదుపరి విచారణ వచ్చే నెల 5కి వాయిదా వేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి అనుమతి ఆదేశాలు తీసుకోవటానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. వాదనలు విన్న హై కోర్టు ఈ మేరకు తీర్పు ఇచ్చింది. తదుపరి విచారణ జూన్ 6కి వాయిదా వేసింది. పోలింగ్ రోజు వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రెంటచింతల మండలం పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం, వీవీప్యాట్‌లను ధ్వంసం చేసిన ఘటనపై ఈసీ తీవ్రంగా స్పందించింది. ఐపీసీ, ప్రజాప్రాతినిధ్య చట్టం, పీడీపీపీ చట్టాల పరిధిలో 10 సెక్షన్లతో పిన్నెల్లిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఐపీసీ కింద 143, 147, 448, 427, 353, 452, 120బి, ఆర్పీ చట్టం 131, 135 సెక్షన్లతో కేసులు నమోదయ్యాయి. పిన్నెల్లి విదేశాలకు పారిపోయేందుకు యత్నిస్తున్నట్లు అనుమానించిన పోలీసులు అన్ని ఎయిర్‌పోర్టులను అప్రమత్తం చేసి లుకౌట్ నోటీసులు జారీ చేశారు. పల్నాడు ఎస్పీ నేతృత్వంలో 8 పోలీసు బృందాలు గాలింపు చేపట్టాయి. ఈ నేపథ్యంలో గురువారం పిన్నెల్లి హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.

నటి హేమ బ్లడ్‌లో డ్రగ్స్ నమూనాలు

డ్రగ్స్ టెస్ట్‌లో అడ్డంగా దొరికిన నటి హేమ

హేమతో పాటు డ్రగ్స్ టెస్ట్‌లో మొత్తం 86 మందికి పాజిటివ్

బెంగళూరు మే 23(నిఘా న్యూస్) బెంగుళూరు శివార్లలో జరిగిన రేవ్ పార్టీలో రోజు రోజుకీ కొన్ని సంచలన విషయాలు బయటపడుతున్నాయి. రేవ్ పార్టీలో పాల్గొన్న నటి హేమ బ్లడ్ లో డ్రగ్స్ నమూనాలు ఉన్నట్లు గుర్తించారు. రేవ్ పార్టీలో పాల్గొన్నా వారందరి రక్త నమూనాలు సేకరించిన బెంగుళూరు పోలీసులు పరీక్షకు పంపించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అందులో టాలీవుడ్ నటి హేమ రక్త నమూనాల్లో డ్రగ్స్ ఉన్నట్లు నార్కొటిక్ టీమ్ పేర్కొంది. ఇప్పుడు ఈ విషయంతో రేవ్‌పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని హేమ చెప్పిన మాటలు అన్ని అబద్దాలే అని తేలిపోయింది. ఈ రేవ్ పార్టీ తరువాత హేమ తాను అక్కడ లేనట్టుగా చిత్రీకరించడానికి బిర్యానీ ఎలా చేస్తారు లాంటి మామూలు వీడియోలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చాలా ప్రయత్నాలు చేసింది. కానీ ఇప్పుడు ఆమె రక్త నమూనాలో

మాదకద్రవ్యాలు తీసుకున్నట్టుగా రూఢీ కావటంతో ఇక ఆమె ఎన్ని చెప్పినా, ఆమె ఆ పార్టీలో వుంది, మాదకద్రవ్యాలు సేవించింది అనే విషయం స్పష్టం అయింది. 'సన్ సెట్ టు సన్ రైజ్ విక్టరీ' పేరుతో బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీ జీఆర్ ఫామ్ హౌస్‌లో గత ఆదివారం రేవ్‌పార్టీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ రేవ్‌పార్టీలో పాల్గొన్న 103 మంది రక్త నమూనాలను ఇటీవల బెంగళూరు నార్కొటిక్ టీమ్ సేకరించింది. 103 మందిలో మొత్తం 86 మంది డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. 59 మంది పురుషుల, 27 మంది మహిళల రక్త నమూనాలు పాజిటివ్ అని తేలింది. నటి హేమ కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. రక్త నమూనాలు పాజిటివ్‌గా తేలిన వారందరికీ సీసీబీ సమన్లు జారీ చేయనుంది. అదే రేవ్‌పార్టీ జరిగిన ఫామ్‌హౌస్‌లోనే నటి హేమ ఉందని, ఆమె వీడియో అక్కడే రికార్డ్ చేసిందని బెంగళూరు పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు.

తాను రేవ్ పార్టీలో పాల్గొనలేదని, ఆ సమయంలో హైదరాబాద్‌లోనే ఉన్నానని హేమ అప్పట్లో ఓ వీడియో విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే రేవ్‌పార్టీకి తాను వెళ్లలేదంటూ రిలీజ్ చేసిన వీడియోలో ఆమె ఏ డ్రస్‌తో ఉన్నారో, బెంగళూరు పోలీసులు విడుదల చేసి ఫొటోలోనూ అదే డ్రస్‌లో ఉన్నారు. దాంతో హేమ చెప్పేది అబద్ధం అని అప్పుడే స్పష్టం అయింది. అయినా కూడా హేమ తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ మరో వీడియో వదిలారు. చివరకు బ్లడ్ శాంపిల్స్ పాజిటివ్‌గా రావడంతో ఆమె బండారం బయటపడింది.డ్రగ్స్ టెస్ట్‌లో హేమకి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. హేమతో పాటు డ్రగ్స్ టెస్ట్‌లో మొత్తం 86 మందికి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు ప్రకటించారు. హేమను బాధితురాలుగా పరిగణించే అవకాశముంది.

దేశాన్ని విభజించి రెండు... ముస్లిం దేశాలను సృష్టించిన కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. కాంగ్రెస్, ఇండియా కూటమి నాయకులు దేశం కన్నా వారి ఓటుబ్యాంకు ముఖ్యమని, ఈ వ్యక్తులు తమ ఓటు బ్యాంకు కోసం దేశాన్ని విభజించారని, వారు ఇండియాను విభజించి రెండు ముస్లిం దేశాలను సృష్టించారని అన్నారు. కలకత్తా హైకోర్టు 2010 తర్వాత జారీ అయిన ఓబీసీ సర్టిఫికేట్లను రద్దు చేసింది. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మోడీ విరుచుకుపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో వారు రాత్రికి రాత్రే ముస్లింలకు, చొరబాటుదారులకు ఓబీసీ సర్టిఫికేట్లు జారీ చేశారు. గత 1012 ఏళ్లలో ముస్లింలకు జారీ చేసిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్లను హైకోర్టు రద్దు చేసింది. కలకత్తా హైకోర్టు నిర్ణయాన్ని సీఎం మమతా బెనర్జీ అంగీకరించడం లేదని, వారు ఓబీసీ రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇది ఇండియా కూటమి మనస్తత్వం అని ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, టీఎంసీ, ఇతర ఇండియా కూటమికి చెందిన పార్టీలు వారి

ఓటు బ్యాంకుకు మద్దతు ఇస్తున్నాయని, అయితే మోడీ జీవించి ఉన్నంత వరకు దళితులు, గిరిజనుల రిజర్వేషన్లను ఎవరూ లాక్కోలేరని విరీకు భరోసా ఇస్తున్నానని మోడీ అన్నారు. ఇది రాజకీయ ప్రసంగం కాదని, అణగారిన వారి హక్కులకు తాను ఇచ్చే హావిరీ అని అన్నారు. 2010 తర్వాత పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్లను కలకత్తా హైకోర్టు బుధవారం రద్దు చేసింది. 1993 చట్టం ప్రకారం కొత్త జాబితాను సిద్ధం చేయాలని పశ్చిమ బెంగాల్ వెనుకబడిన తరగతుల కమిషన్‌ను కోర్టు ఆదేశించింది. దాదాపుగా 5 లక్షల ఓబీసీ సర్టిఫికేట్లు రద్దయ్యాయి. 2010 తర్వాత ఓబీసీ కోటా కింద ఉద్యోగాల్లో ఉన్నవారు, వాటిని పొందే ప్రక్రియలో ఉన్న వారు కోటా నుంచి మినహాయింపబడరు. వారి ఉద్యోగాలపై ఎలాంటి ప్రభావం ఉండదు. కలకత్తా హైకోర్టు తీర్పు తర్వాత, ఈ తీర్పును అంగీకరించబోమని సీఎం మమతా బెనర్జీ అన్నారు.

పీర్జాదిగూడ మేయర్‌పై కేసు నమోదు

ఘట్ కేసర్ మే 23 (నిఘా న్యూస్): మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదైన ఘటన ఘట్ కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్ స్పెక్టర్ ఎస్ సైదులు తెలిపిన ప్రకారం ఈనెల 19వ తేదీన పీర్జాదిగూడ కార్పొరేటర్ అమర్ సింగ్ (కాంగ్రెస్) పెద్ద అంబర్ పేట్ లోని బంధువు ఇంట్లో జరిగిన శుభకార్యానికి అతనితో పాటు పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, చంద్రారెడ్డి లతో పాటు మరో 10 మంది వెళ్లారు. శుభకార్యం ముగిసిన అనంతరం అందరు కారులో పీర్జాదిగూడకు బయలు దేరారు. వీరిని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, హరిశంకర్ రెడ్డి, అనంత రెడ్డి, రఘుపతిరెడ్డి, పోచయ్య, బండి సతీష్, బండారి రవీందర్, కొత్తూరి మహేష్, మద్ది యుగేందర్ రెడ్డి, మధు సూదన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మలారెడ్డి, ఘట్ కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, ఎండీ సీరాజ్, బండారి ఆంజనేయులు, అతని అనుచరులు ఔటర్ టోల్ ప్లాజా ఎగ్జిట్ 9 వద్ద అమర్ సింగ్ ప్రయాణిస్తున్నకారును ఆపి దాడి యత్నించారు. వారి నుంచి తప్పించుకుని పోలీసు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు అదే రోజు రాత్రి 323, 147, 148, 149, 511 సెక్షన్లు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు వివరాలు చెప్పేందుకు పోలీసులు మౌనం.. కార్పొరేటర్ అమర్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశారా.. దర్యాప్తు చేపట్టారా.. అని రెండురోజుల పాటు పోలీసులను మీడియా ప్రతినిధులు ఆడిగిన వారి నుంచి మౌనమే సమాధానం వచ్చింది. అమర్ సింగ్ ఫిర్యాదు చేసిన రోజే కేసు నమోదు చేసిన పోలీసులు మీడియాకు వివరాలు చెప్పకపోవడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రజ్వల్..వెంటనే పోలీసులకు లొంగిపో

(మొదటిపేజీ తరువాయి)

లొంగిపోవాలని అతడి తాత, మాజీ ప్రధాని దేవెగౌడ సూచించారు. లేకుంటే తన ఆగ్రహాన్ని చవి చూడాల్సి ఉంటుందని ప్రజ్వల్‌ను ఆయన హెచ్చరించారు. మై వార్నింగ్ టు ప్రజ్వల్ రేవణ్ణ పేరుతో గురువారం ఎక్స్ వేదికగా తాను రాసిన లేఖను దేవగౌడ పోస్ట్ చేశారు. నీవు నా సహనాన్ని పరీక్షించవద్దు. ఎక్కడ ఉన్నా తిరిగి రావాలి. న్యాయ పక్రియను ఎదుర్కోవలసి ఉందని ప్రజ్వల్‌కు ఈ సందర్భంగా దేవగౌడ సూచించారు. అయితే ఈ లేఖ ద్వారా ప్రజ్వల్‌ను తాను అభ్యర్థించడం లేదని హెచ్

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే సాయం ఐదు వేలు

పెబ్బేరు, మే 23 (నిఘా న్యూస్): పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన కావలి గట్టన్న(80) బుదవారం అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ఎమ్మెల్యే మేఘారెడ్డికి విషయం తెలియజేయగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి మృతుడి కుటుంబానికి సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, గ్రామ అధ్యక్షుడు చిన్నోడు స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఐదు వేల సాయం అందజేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమన్న, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ రామకోటి, కావలి పెంటయ్య,పిట్ట నాగేంద్రం,ఆటో బాలస్వామి,పిట్ట రాముడు, గొల్ల విష్ణు,రాంపోగు ఆంజనేయులు,కావలి భగవంతు, కావలి బాలకృష్ణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత హత్య దారుణం

మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి

వనపర్తి, మే 23 (నిఘా న్యూస్): చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీధర్ రెడ్డిని హత్య చేయడం దారుణమని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి,ఆ కుటుంబానికి నా సహకారం, పార్టీ సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 5నెలల్లో ఒక్క కొల్లాపూర్ నియోజకవర్గంలోనే ఇద్దరు బీఆర్ఎస్ నాయకులు హత్యకు గురికావడం, పలుచోట్ల నేతలు, కార్యకర్తలపై దాడులు జరగటం దురదృష్టకరమన్నారు. ప్రజాస్వామ్యంలో హత్యా రాజకీయాలకు తావులేదని,ప్రశ్నించే గొంతుకలను బెదిరింపులతో కాంగ్రెస్ ప్రభుత్వం భయపెట్టలేదని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు మనో ధైర్యాన్ని కోల్పోవద్దని, పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాజకీయ ప్రేరేపిత హత్యపై తక్షణం విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని రావుల చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు.

పారిశుద్ధ్య కార్మికుల కు నూతన వస్త్రాలు

హైదరాబాద్, మే 23 (నిఘా న్యూస్): బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని గురువారం శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి విద్యానగర్, రాంనగర్, నాగమయ్య కుంటలోని పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, చెప్పులు, గొడుగులు అంద చేశారు.ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో పేదలకు, అర్చకులకు వీటిని అందచేస్తామని అన్నారు. పేదలకు నిత్యావసర సరుకులు అందచేసినట్లు సంస్థ అధ్యక్షురాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వేణు గీతిక,రమణ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

ఉప్పల్, మే 23 (నిఘా న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గంలోని రామంతపూర్, హబ్సిగూడ, నాచారం, ఉప్పల్, చిల్కానగర్, కాప్రా, మల్లాపూర్ తదితర డివిజన్లోకి చెందిన పలు బస్తీల ప్రజలు, అసోసియేషన్ ల ప్రతినిధులు వినతి పత్రాలను అందజేశారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పరమేశ్వర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన ప్రజలు బస్తీ వాసులు అసోసియేషన్ల ప్రతినిధులు ప్రతినిత్యం తన దృష్టికి తీసుకు వస్తున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కొన్ని అసోసియేషన్ ప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు నిధులతో కూడుకున్నవి కావడం వల్ల ఆయా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయించాలని కోరనున్నట్లు తెలిపారు.

వైభవంగా అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు

నల్లకుంట, మే 23 (నిఘా న్యూస్): నల్లకుంట నరసింహ బస్తీలోని పోచమ్మ అమ్మవారి దేవాలయం 13వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అమ్మవారికి విశేష అభిషేకం, అలంకరణ, కుంకుమార్చన పూజాది కార్యక్రమాల్లో అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులుఅందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సహకారం

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్

షాద్ నగర్, మే 23 (నిఘా న్యూస్): చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వై జంక్షన్ నిర్మాణం కోసం పూర్తిస్థాయిలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కృషి చేస్తారన్నారని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర నాయకులు అభిమానులు కలుసుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఆయనకు స్వయంగా కలుసుకొని పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి విషయంలో మంత్రితో కాసేపు మాట్లాడినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. నియోజకవర్గంలో రోడ్లు, భవనాలు, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయాల్లో మంత్రి తన శాఖ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందజేయాలి అన్నట్టు చెప్పారు. నియోజవర్గ రాజకీయాల్లో తనదైన మార్క్ ను వేస్తానని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. హ్యాపీ బర్త్ డే అన్నా అంటూ కోమటిరెడ్డి వెంకటరెడ్డికీ ఎమ్మెల్యే శంకర్ ఆప్యాయంగా అభినందనలు తెలిపారు. గురువారం మంత్రి కోమటిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి ఆయన వివిధ హోదాల్లో పని చేసి 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ శాసనసభ నియోజకవర్గం నుండి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యారని, ఆయన ఆ తరువాత 2004, 2009, 2014లో వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికైన డైనమిక్ లీడర్ అని కొనియాడారు.

చారిత్రక నిర్మాణంగా పాలిటెక్నిక్ కళాశాల

మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, మే 23 (నిఘా న్యూస్): చారిత్రాత్మక కట్టడమైన పాలిటెక్నిక్ కళాశాలను అన్ని విధాలుగా బాగు చేసుకుందామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మార్నింగ్ వాక్ లో వనపర్తి పట్టణ వాసులను కలిసి మాట్లాడారు.పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న పురాతన బావికి జాలి ఏర్పాటు, ఉదయపు నడక కోసం వాకింగ్ ట్రాక్, రాత్రి సమయంలో కళాశాల ఆవరణలో పూర్తిగా చీకటి ఉండడంతో ఇబ్బందులు ఏర్పడు తున్నాయని పట్టణ వాసులు పేర్కొనడంతో స్పందించిన ఎమ్మెల్యే హైమాస్ట్ లైట్లు సైతం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని పరిశీలించారు.కళాశాల పటిష్టత నిర్మాణాల కోసం మంజూరైన నిధులను వెనక్కి వెళ్ళకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నిలుపుదల చేశామని ఆ నిధులతో కళాశాలను పూర్తిస్థాయిలో పటిష్టపరచుకుందామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ మార్నింగ్ వాక్ లో ఎంఎల్ఏ పట్టణ వాసులతో కలిసి ఎమ్మెల్యే కాసేపు సరదాగా క్రికెట్ మ్యాచ్, ఫుట్బాల్, షటిల్ బ్యాట్మెంటన్ ఆటలు ఆడారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ కౌన్సిలర్లు చీర్ల సత్యం సాగర్, బ్రహ్మం చారి, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎల్ ఎన్. రమేష్, బొంబాయి మన్నెంకొండ, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భగవంతుడు ఉన్నాడని నిరూపించిన తాత్వికుడు

ఆస్థికత్వానికి జీవం పోసిన అన్నమయ్య అంబరాన్నంటిన అన్నమయ్య జయంతి వేడుకలు

కర్నూలు, మే 23 (నిఘా న్యూస్): తొలి తెలుగు వాగ్గేయకారుడు, పదకవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల 616వ జయంతి వేడుకలు కర్నూలు శివారులోని శ్రీ గోదాగోకులం నందు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త మాట్లాడుతూ అన్నమయ్య కారణ జన్ముడని, 32వేల సంకీర్తనలతో భగవంతుని గుణగణాలను కీర్తించి, శాశ్వతమైన బ్రహ్మపదాన్ని చేరుటకు ఈ నాటి సమాజానికి గొప్ప మార్గదర్శి అయ్యారని, సమాజంలో భగవంతుడు ఉన్నాడని నిరూపించిన పరమ తాత్వికుడని, ఆయన కీర్తనలు అజరామరమని కొనియాడారు. ఈ వేడుకలలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానములు అన్నమాచార్య ప్రాజెక్టు కర్నూలు జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో అత్యంత మనోహరంగా, శ్రవణ పేయంగా అన్నమాచార్య సంకీర్తనలు గానం, అన్నమాచార్యుల జీవిత చరిత్ర హరికథా గానం, బృందగానం చేశారు. శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్యాలయం విద్యార్థులచే మల్లీశ్వరి, దేవిశ్రీ ఆధ్వర్యంలో అన్నమయ్య కీర్తనలకు నృత్య నీరాజనం పేరుతో నాట్యవిన్యాసాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా అన్నమయ్యకు అర్చన,పూజ, తిరుమాడ వీధులలో నఖరసంకీర్తన మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదా పరివారం సభ్యులు పాలాది సుబ్రహ్మణ్యం, పెరుమళ్ళ బాల సుధాకర్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, ఇటిక్యాల పుల్లయ్య, చిత్రాల వీరయ్య, భీమిశెట్టి ప్రకాశ్, తలుపుల శ్రీనాథ్, వేముల రవిప్రకాష్, అర్చకులు కిరణ్ భట్టర్, శేషాచార్యులు, లక్ష్మీనారాయణా చార్యులు, మహేషా చార్యులు, కస్తూరి శేషయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కర్నూలు పట్టణానికి చెందిన సంగీత అధ్యాపకులు సి.సరస్వతమ్మతో పాటు, కళాకారులందరినీ గోదాగోకులం బృందం ఘన సన్మానం చేశారు.

భగవంతుడు ఉన్నాడని నిరూపించిన తాత్వికుడు

అసమాన తలపై అలుపెరుగని పోరు: డిబిఎఫ్

హన్మ కొండ, మే 23 (నిఘా న్యూస్): సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా వర్గాల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అనేక ప్రజా ఉద్యమాలకు దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) నేతృత్వం వహిస్తూ కేంద్ర బిందువుగా మారిందని(డిబీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండలంలోని అక్కంపేట, నాగయ్య పల్లి గ్రామాలలో ఈనెల 30న హైదరాబాద్ లో జరిగే డిబిఎఫ్ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు తరలిరావాలని ప్రజలకు పిలుపునిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1995లో ఏర్పడిన డిబిఎఫ్ గత మూడు దశాబ్దాలుగా పీడత వర్గాలకు అండగా నిలుస్తూ, అసమానతలపై అలుపెరుగని పోరు సాగిస్తూ, బహుజనలకు రాజ్యాధికారం అందించడమే అంతిమ లక్ష్యంగా ఒకవైపు పని చేస్తూనే మరోవైపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం-2013 కోసం జరిగిన పోరాటంలో కీలక పాత్ర వహించడంతో పాటు 2016లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తొలగించడానికి నాటి కేంద్ర ప్రభుత్వం చేసిన కుట్రలకు నిరసనగా జరిగిన పోరాటంలో ముందు వరుసలో ఉండి పోరాడిందని తెలిపారు. సబ్బండ వర్గాల ప్రజల అభీష్టం మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాలు పంచుకోవడంతో పాటు, భారత రాజ్యాంగ పరిరక్షణ పోరాటానికి నడుం బిగించిందన్నారు. దేశవ్యాప్తంగా 80 కోట్ల కు పైబడిన కూలీలు ఆధారపడిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించడానికి మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలువేరు బిక్షపతి, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్,అక్కంపేట మాజీ సర్పంచ్ మాదాసి కుమారస్వామి, నాయకులు మేకల సాంబయ్య, సిలువేరు ప్రసంగి, సిలువేరు రమేష్, గిన్నారపు శ్రీకాంత్, మాదాసి నవీన్,గిన్నారపు మైబు, గిన్నారపు ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అనంత పద్మనాభుని కళ్యాణం

హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, మే 23 (నిఘా న్యూస్): షాద్ నగర్ నియోకవర్గం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో శ్రీ అనంత పద్మనాభ స్వామి కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ అనిత రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, ఎంపీపి మధుసూదన్ రెడ్డి,సుదర్శన్ గౌడ్ నవీన్ చారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెబ్బేరు, మే 23 (నిఘా న్యూస్): పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దమందడి మండలం సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి తల్లిదండ్రులు వెంకటమ్మ, సాయిరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో క్షణక్షణం చాలా విలువైనదని యువకులు విలువైన సమయాన్ని బంగారు భవిష్యత్తు కోసం కేటాయించాలని,ఉన్నతమైన చదువులు, క్రీడల తోపాటు తల్లిదండ్రులను దైవంగా భావించి ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని గెలిచినవారు ఓడినవారు ఎలాంటి బావోగ్వేదాలకు లోను కాకుండా క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఆయన అన్నారు. ముఖ్యంగా యువకులు చెడు మార్గాలకు ఆకర్షితులవ్వకుండా ఉన్నతమైన మార్గాలను ఎంచుకొని భవిష్యత్తులో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్,ఖిల్లాగణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి,పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వైరాలో నేడు హరీష్ రావు సభ

కారేపల్లి, మే 23 (నిఘా న్యూస్): వైరాలో జరిగే పట్టభద్రుల సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి హరీశ్ రావు రానున్నారని వైరా బీఆర్ఎస్ పార్టీ లకావత్ గిరిబాబు తెలిపారు. ప్రచారంలో ఈ నెల 27న జరగనున్న ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే భారీ మెజార్టీ వచ్చేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల వైరా బీఆర్ఎస్ ఇంచార్జ్ లకావత్ గిరిబాబు పిలుపునిచ్చారు. ఈ నెల 24 న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు వైరా నియోజకవర్గంలో జరిగే పట్టభద్రుల ఓటర్లతో సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి ఉద్యోగస్తులు, గ్రాడ్యుయేట్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల,సొసైటీవైస్చైర్మన్ ధరావత్ మంగీలాల్, వైరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

అబ్దుల్లాపూర్ మెట్, మే 23 (నిఘా న్యూస్): అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని బాచారం గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియజేయాలని రైతులకు తెలిపారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని అధికారులకు సూచించారు. రైతుల తొందరపడి దళారులను ఆశ్రయించి నష్ట పోవద్దని ప్రభుత్వం ప్రకటించిన మేరకు మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో డిపిఓ ధాత్రి దేవి జిల్లా సివిల్ సప్లై అధికారి మనోహర్ కుమార్ రాథోడ్ సివిల్ సప్లై డిఎం విజయలక్ష్మి అబ్దుల్లాపూర్ మెట్తహసిల్దార్ రవీందర్ దత్తు మండల వ్యవసాయ అధికారి అర్ ఐ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించండి

వలిగొండ, మే 23 (నిఘా న్యూస్): వలిగొండ మండల పరిధిలోని వేల్పర్తి గ్రామంలో ఈ నెల 27 జరిగే పట్టభద్రుల ఎన్నికల లో భాగంగా ఎం ఎల్ సి అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలుపు కోసం ముమ్మర ప్రచారం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, ఎంపీటీసీ ఎడవెల్లి యాదగిరి,మండల నాయకులు చిలుమల్ల సత్తి రెడ్డి, మండల ఎస్ సి ఎల్ అధ్యక్షులు పల్లెర్ల సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ సైదులు,మాజీ ఉప సర్పంచ్ కల్కూరి చంద్రయ్య, ఎడవెల్లి స్వామి తదితరలు పాల్గొన్నారు.

పట్టభద్రులు తొలి ప్రాధాన్యత ఓటు బిజెపికి వేయండి

తుంగతుర్తి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి కె.ఎస్ రత్నం

అడ్డగూడూరు, మే 23 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలిపించాలని తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి కె ఎస్ రత్నం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గెలిచేది బిజెపి ప్రభుత్వం అన్నారు. ప్రశ్నించే గొంతు అయినా గుజ్జుల ప్రేమందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రను కోరారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామ చంద్రయ్య, తుంగతుర్తి అసెంబ్లీ జాయింట్ కో కన్వీనర్ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఇమ్మానేయులు, గూడా అవిలయ్య, కొత్తోజు నవీన్, లింగాల నరసింహ, మరాటి కుమారస్వామి, ఏనుగు బీరుమల్లు, నరేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కారేపల్లి, మే 23 (నిఘా న్యూస్): సింగరేణి మండల కేంద్రంలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ కళాశాలలో ఈ పరీక్షలకు 400 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలియజేశారు. పరీక్ష కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధమని తెలిపారు.

హిమాచల క్షేత్రంలో...

లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం వందలాదిగా తరలివచ్చిన భక్తజనం

మంగపేట, మే 23 (నిఘా న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు గ్రామ సమీపంలో గల గుట్టపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఇట్టి కార్యక్రమం ఆలయ ఇన్చార్జి ఈవో శనిగల మహేష్ ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు మురళీకృష్ణమా చార్యులు తన బృందంతో పాటు మల్లూరు ఆలయ పూజారులు ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి మేళతాళాలతో కళ్యాణ మండపం దగ్గరకు తీసుకువచ్చారు. గుట్ట పైనున్న కళ్యాణ మండపంలో గురువారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం అశేష భక్తుల నడుమ అంగరంగ వైభవంగా జరిపగా తలంబ్రాల కోసం భక్తులు ఎగబడ్డారు. కాగా హేమాచల క్షేత్రం గుట్టపై భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఈవో మహేష్ తెలిపారు.

ఇస్లాంపూర్ లో.. నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తూప్రాన్, మే 23 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ మల్కాపూర్ గ్రామ పరిధి 33/11 కేవి స్టేషన్ లో గురువారం ఉదయం 8 గంటల ప్రాంతం నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు నిలిపివేయడం జరుగుతుంది. రోడ్డుకు ఇరువైపులో ఉన్న చెట్లు ఏపుగా పెరగడంతో కొమ్మలు నరికివేత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని దీని దృష్ట్యా విద్యుత్ నిలుపుదల చేస్తున్నామని ఏఈ వివరాలు తెలిపారు.

కాంగ్రెస్ కు డబుల్ డిజిట్ ఖాయం

రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ జిబి శ్యామ్ రావు

నల్లకుంట, మే 23 (నిఘా న్యూస్): లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పదమూడు సీట్లను కైవసం చేసుకుని విజయ దుందుభి మోగించనుందని ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ జిబి శ్యామ్ రావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం తిలక్ నగర్ లో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలు లోక్ సభ ఎన్నికల్లోను పార్టీకి అండగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు పార్టీని విజయం వైపు నడిపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటానుదన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించి రికార్డు సృష్టిస్తారని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు సురక్షితం

పిహెచ్ఎన్ మారనాత సాల్వ

హైదరాబాద్, మే 23 (నిఘా న్యూస్): గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయించుకుంటే తల్లి శిశువు ఆరోగ్యంగా ఉంటారని పిహెచ్ఎన్ మారనాత సాల్వ వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిహెచ్ఎన్ సాల్వ అధ్యక్షతన గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. మహిళలు గర్భం దాల్చిన వెంటనే డాక్టర్ కు సంప్రదించి, వారి సూచనల ప్రకారం ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు కలిసి మాతా శిశు ఆరోగ్య కార్డులో పేరు నమోదు చేయించు కోవాలని సూచించారు. తద్వారా ఆరోగ్య కేంద్రం ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కాల్షియం మాత్రలు, ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా తగిన మోతాదులో వాడాలని తెలిపారు. డాక్టర్ల సూచనల ప్రకారం ఆరోగ్య సూత్రాలు పాటించి, గర్భిణీ స్త్రీలు సాధారణ ప్రసవాలు చేయించు కోవడానికి సిద్ధమై ఉండాలని కోరారు. నాంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవాల నిమిత్తం నాంపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో పేర్లు నమోదు చేయించి ప్రసూతి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో సుఖ ప్రసవాలు చేయించడం జరుగుతుందని వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేష్, స్పెషల్ ప్రోగ్రాం హెల్త్ ఆఫీసర్ నాగేందర్ బాబు, ఇంచార్జ్ డాక్టర్ యుమెరా సమ్రిన్ ఆగాపూర మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, సాధారణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమంలో భాగంగా ప్రతి బుధవారం, శనివారం మల్లేపల్లి, అమిని బాయి మండి, రెడ్ హిల్స్ , బజార్ ఘాట్, సీతారాంబాగ్, మంగర్ భారతి తదితర ఆరోగ్య ఉప కేంద్రాలలో ఆరోగ్య కార్యకర్తలు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు సైతం అవసరమగు టీకాలు ఇచ్చి, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా తల్లి బిడ్డల ఆరోగ్యమే తమ లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ వందన, ఆరోగ్య కార్యకర్తలు మాధవి, ల్యాప్ టెక్నీషియన్, ఆశా కార్యకర్తలు బీహెచ్ సునీత, ఝాన్సీ, సువర్ణ, ఎన్ కళ, వందన, సుమన, యశోద, సురేఖ, సాయమ్మ, 20 మంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

బాబా నగర్ లో డ్రైనేజీ సమస్య పరిష్కారం

మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్

నాచారం, మే 23 (నిఘా న్యూస్): మల్లాపూర్ ఐదవ డివిజన్ పరిధిలోని బాబా నగర్ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు చేపట్టాలని మల్లాపూర్ ఐదవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం బాబా నగర్ కు చెందిన ప్రజలు డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని సాయి కిరణ్ గౌడ్ డిస్టిక్ తీసుకు రావడంతో వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆయా కాలనీలో పర్యటించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కప్పర సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులు సమస్యలను దృష్టికి తీసుకెళ్ల వెంటనే సత్వరమే పరిష్కరించుతున్నందున ఆయన వారికి ధన్యవాదాలు తెలిపారు. బాబా నగర్ వాసులు డ్రైనేజీ సమస్యను సాయికిరణ్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించిన ఆయనకు బాబా నగర్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. మల్లాపూర్ డివిజన్ ప్రజలు ఏ సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

కొండాపూర్ గ్రామానికి ఉచిత బస్సు బంద్

వారం రోజులుగా ప్రజల తీవ్ర ఇబ్బందులు

మనోహరాబాద్, మే 23 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా మనోహరబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామానికి గత వారం రోజుల నుంచి ఆర్టీసీ బస్సు రాకపోవడంతో గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన మహిళలకు నిరాశే మిగిలిందని కొండాపూర్ గ్రామ మహిళలు ఆరోపిస్తున్నారు. అప్పటి టిడిపి ప్రభుత్వం హాయంలో విజయరామారావు చేతుల మీదుగా గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసుకున్నామని ప్రజలు తెలిపారు. నాటి నుంచి నేటి వరకు రవాణాకు ఇబ్బంది లేకుండా బస్సు సౌకర్యం ఉందని మహిళలు ఆనందపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి ఆరు నెలలు గడుస్తున్న ఆర్టీసీ బస్సు రవాణా సౌకర్యం బంద్ చేయడం సరికాదని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి నుంచి 6 కిలోమీటర్ల మేర ఉన్న గ్రామంలోకి ఆర్టీసీ బస్సు రాకపోవడంతో కాలేజీ విద్యార్థులు ఉద్యోగస్తులు ఇతర గ్రామాలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్న ప్రభుత్వం చొరవ చూపి గ్రామానికి బస్సు నడపాలని లేకపోతే మేడ్చల్ బస్ డిపో ఎదురుగా ధర్నాకు దిగుతామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.

లారీల సంఖ్యను పెంచి ధాన్యాన్ని తరలించాలి

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల, మే 23 (నిఘా న్యూస్): కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరగా తరలించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. చందుర్తి మండలంలోని మర్రిగడ్డ, మల్యాల, రుద్రంగి మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు. ఎంత దిగుబడి వచ్చింది? ఖరీఫ్ లో ఎంత? యాసంగిలో ఎంత దిగుబడి వచ్చిందో అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వసతుల పై ఆరా తీశారు. వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. మర్రిగడ్డ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, ధాన్యం కాంటాలు, తేమ యంత్రాలు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు ఉన్నాయా లేవా అని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు. లారీల సంఖ్యను పెంచాలని, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ త్వరితగతిన చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహసీల్దార్లు శ్రీనివాస్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

నల్లగుట్ట శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి జయంతి

ఉత్సవాల్లో పాల్గొన్న కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్, మే 23 (నిఘా న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన స్వామి వారి కళ్యాణంలో గురువారం కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ నేత కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ని ఘనంగా సత్కరించారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఇంద్రసేన గుప్తా యాదగిరి నాగిళ్ల శ్రీనివాస శ్రీరాములు యాం సాగర్ సురేష్ నర్సింహారెడ్డి లక్ష్మణ్ సంజీవరెడ్డి నరసమ్మ కావలి శ్రీనివాస్ శంకర్ రెడ్డి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని పూజలు

వలిగొండ, మే 23 (నిఘా న్యూస్): వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఓటర్ ని కలిసి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి వలిగొండ ఎంపీటీసీ పల్సం రమేష్ గౌడ్ పిఎ సిఎస్ డైరెక్టర్ కొమురెల్లి సంజీవ రెడ్డి మండల సీనియర్ నాయకులు ఐటిపాముల సత్యనారాయణ కొండూరు వెంకటేశం గౌడ్ ఐటిపాముల ప్రభాకర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శాంతి కుమార్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఆఫ్రోజ్ గ్రంథాలయ చైర్మన్ పబ్బు వెంకటరమణ మాజీ మత్స్యగిరిగుట్ట ధర్మకర్త పోలేపాక బిక్షపతి మాజీ మార్కెట్ డైరెక్టర్ కాసుల మధుసూదన్ గౌడ్ పోలేపాక సత్యనారాయణ బల్గురి నరేష్ రెడ్డి దొంతర పోయిన నరేష్ ఈతప నరసింహ పోలేపాక శ్రీశైలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి గాదరి కిషోర్ సాయం

అడ్డగూడూరు, మే 23 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు చింత వెంకటయ్య భార్య చింత కల్పన ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మృతురాలి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు 10 వేల ఆర్థికసాయం అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, పోన్నాల వెంకటేశ్వర్లు, మాదాను ఆంథోని, గజ్జెల్లి రవి, బాలెంల అరవింద్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

అడగూడూరు, మే 23 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వళ్లంబట్ల రవీందర్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప,కన్నెబోయిన నర్సయ్య, ఊడుగు మల్లేష్, బాలెంల నరేష్,బండ నరేందర్, బాలెంల మధుకర్, బండి యాదగిరి, సకినాల యాదగిరి, దేవంజిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ గుడిలో జడ్పీ చైర్మన్ పూజలు

వలిగొండ, మే 23 (నిఘా న్యూస్): వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో ముత్యాలమ్మ గుడి, చెన్నకేశవ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొడితల నాగరాజు జక్కడి శ్రీనివాసరెడ్డి, ఓరుగంటి స్వామి, బాతాని శ్రీనివాస్ ఆకుల మచ్చగిరి, కలుకూరు రాములు, శేఖర్, సురేష్, యాదగిరి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ల దొంగతనాలు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న ఘరానా నేరగాడిని పట్టుకున్న అంబర్ పేట పోలీస్ స్టేషన్ క్రైమ్ టీం, డీసీపీ ఈస్ట్ జోన్ టీం పోలీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేస్తున్న కాచిగూడ ఏసిపి రఘు.

-అంబర్ పేట్ మే 23 (నిఘా న్యూస్):

మంత్రి ఉత్తమపై వ్యాఖ్యలు అర్ధరహితం

పిఎసిఎస్ డైరెక్టర్ బోడపూడి సత్యనారాయణ

అనంతగిరి, మే 23 (నిఘా న్యూస్): మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని అనంతగిరి పీఏసిఎస్ డైరెక్టర్. బోడపూడి సత్యనారాయణ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేసులో ఉన్నానని చెప్పడానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు పంపించారని అర్థంలేని ఆరోపణలు చేయడం, నిజాయితీగల మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పై నిందలు వేయడం తగదన్నారు. దేశ సేవ చేసిన వ్యక్తిపై ఎటువంటి చిల్లర ఆరోపణలు మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై కావాలని పనిగట్టుకుని బిజెపి పార్టీ వారు విమర్శలు చేస్తున్నారని, ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి చెప్పాలని డిమాండ్ చేశారు.

పోలీసుల కార్డెన్ సెర్చ్

విశాఖపట్నం, మే 23 (నిఘా న్యూస్): నగరంలో కౌంటింగ్ సమయం దగ్గర పడటంతో అవాంఛనీయ సంఘటన జరగకుండా సీపీ రవిశంకర్ అయ్యర్ ఆదేశాల మేరకు నగరంలో పలు ప్రాంతాల్లో గురువారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు డిసిపి -2 మేక సత్తిబాబు వెస్ట్ ఏసిపి అన్నపు నరసింహమూర్తి ఆధ్వర్యంలో బర్మా క్యాంప్ ఏరియాలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. 14 బైకులు 70 వివిధ ఎంఎల్ కలిగిన 55 మందు బాటిల్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు అనుమానిత వ్యక్తులను విచారించారు.

దివ్యాంగ చిన్నారుల గుర్తింపు కోసం సర్వే

అల్లూరి జిల్లా, మే 23 (నిఘా న్యూస్): చింతూరు మండలంలో 18 సంవత్సరాల లోపు, ఇంతవరకు బడిలో పేరు నమోదు కాని ప్రత్యేక అవసరాల చిన్నారుల గుర్తింపు, తదుపరి బడిలో పేరు నమోదు చేసే (సి డబ్ల్యూ ఎస్ ఎన్) సర్వే చేస్తున్నారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల రిసోర్స్ పర్సన్స్ ఆర్ శ్యామ్ ఈ సందర్భంగా సర్వే కార్యక్రమాన్ని ఏ ఎస్ ఆర్ జిల్లా సహిత విద్యా సమన్వయకర్త కొమ్మ భాస్కరరావు గురువారం ఆకస్మికంగా పరిశీలించారు.

మే 25-26 న.. శిల్పరామంలో ఎడ్యుకేషన్ ఫెయిర్

పాల్గొననున్న కాలేజీలు, యూనివర్సిటీలు

ఉప్పల్, మే 23 (నిఘా న్యూస్): తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో మే 25-26 న ఉప్పల్ శిల్పరామం లో జరగనున్న తెలంగాణఎడ్యుకేషన్ఫెయిర్‌కీ ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిసి ఆహ్వానించారు. దానికి వారు సుముఖత వ్యక్తం చేసారని తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు పెండెం తారక్ గౌడ్ వ్యక్తం చేసారు. ఈ సమ్మేళననికి శరత్ నాయక్ ఐఏఎస్, తెలంగాణ పబ్లిక్ ప్రసిక్యూటీర్ పల్లె నాగేశ్వరావు పాల్గొనున్నారు. ఈ సమ్మేళనంలో మన రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాల కళాశాలలు యూనివర్సిటీలు కెరీర్ గైడెన్స్ నిపుణులు కావున విద్యార్థి విద్యార్నిలు వారి తల్లితండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో కెరీర్ అశోక్, ఉపాధ్యక్షులు రమేష్ నాయుడు పాల్గొన్నారు. ప్రవేశం ఉచితం

మండుటెండల్లోనూ ఆకుపచ్చ తోరణం

నర్మాల గ్రామ ప్రధాన రోడ్డులో హరితహారం చెట్లు

గంభీరావుపేట, మే 23 (నిఘా న్యూస్): గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు నర్మాల, మల్లుపల్లి లక్ష్మిపూర్ తండా తదితర గ్రామాల్లో హరితహారంలో భాగంగా రోడ్ల వెంబడి నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. ప్రధాన రహదారులు మండు వేసవికాలంలోనూ ప్రధాన రహదారులు ఆకుపచ్చ తోరణాలుగా మారాయి. ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. పల్లెలకు పచ్చని తోరణాలు కట్టినట్టుగా చెట్లు కప్పి వేయడంతో రంగు రంగుల పూలతో అందంగా కనువిందు చేస్తున్నాయి. వాహనదారులకు ఎండ వేడిమి నుండి ఉపశమనం లభిస్తుంది. హరితహారం మొక్కలు గత పాలకులు సంరక్షించడంతో ఇప్పుడు ఆహ్లాదాన్ని పంచుతున్నాయని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పకడ్బందీగా ఓట్ల లెక్కింపు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, మే 23 (నిఘా న్యూస్): ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. నిర్ణీత సమయంలోగా ఫలితాలను వెల్లడించేందుకు అనుగుణంగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రణాళికాయుత చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గురువారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, ఇతర అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్, ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ లో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి జిల్లాలో చేపట్టిన చర్యలను జిల్లా ఎన్నికల అధికారి సీఈవోకు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున వివరించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని, మూడంచెల విధానంలో భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచామని చెప్పారు. కేంద్ర బలగాలతో పాటు సుమారు 500 మంది సివిల్ పోలీసులు భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. 176 సీసీ కెమెరాలు అమర్చామని, వాటిని మానిటరింగ్ రూమ్ కు అనుసంధానం చేసి రోజువారీ పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి ఏయూ పరిధిలో ఏడు హాళ్లు గుర్తించామని, నియోజకవర్గానికి రెండేసి చొప్పున మొత్తం 98 టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 140 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. ఒక్కో టేబుల్ కు గాను ఒక్కో కౌంటింగ్ సూపర్ వైజర్, ఒక్కో కౌంటింగ్ అసిస్టెంటు, ఒక్కో మైక్రో అబ్జర్వర్ను నియమించామని చెప్పారు. పార్లమెంటు పరిధిలోని పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియను మూడు రౌండ్లలో నిర్వహించనున్నామని, దానికి గాను రెండు హాళ్లను గుర్తించామని, 18 టేబుళ్లను కేటాయించామని వివరించారు. 18 మంది కౌంటింగ్ సూపర్ వైజర్లను, 36 మంది కౌంటింగ్ అసిస్టెంట్లను, మరొక 18 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని పేర్కొన్నారు. జిల్లాలోని అసెంబ్లీలకు వచ్చేసరికి పార్లమెంటుతో కలిపే అన్ని ఏర్పాట్లు చేశామని అదనంగా పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించి మరొక మూడు రౌండ్లు పార్లమెంటు పరిధిలో పెరుగుతాయని స్పష్టం చేశారు. అసెంబ్లీల పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు గాను ఐదు హాళ్లలో 33 టేబుళ్లు ఏర్పాటు చేశామని, 15 రౌండ్లలో లెక్కింపు పూర్తి కానుందని వెల్లడించారు. 24 మంది అదనపు ఏఆర్వోలు, 33 మంది కౌంటింగ్ సూపర్ వైజర్లు, 57 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 33 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని జిల్లా కలెక్టర్ వివరించారు. సంబంధిత అధికారులకు, సిబ్బందికి నిర్ణీత కాలంలో శిక్షణ అందిస్తామని, ఈ నెల 25న తొలి విడత ర్యాండమైజేషన్, జూన్ 2వ తేదీన రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహిస్తామని వివరించారు.

పాఠశాల నిబంధనలు అమలు చేయండి

- అమలు చేయడం చేతకాక పోతే వాటిని మార్చండి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్

మేడ్చల్, మే 23 (నిఘా న్యూస్): మేడ్చల్ మండలంలో గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ రాథోడ్ డిమాండ్ చేశారు.ఇప్పటివరకు గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు అకాడమీకేర్ ప్రారంభం కాకముందే అడ్మిషన్ పేరిట విద్యార్థులు దగ్గర్నుండి లక్షల రూపాయలు దోపిడీ చేసుకుంటున్న విద్యా శాఖ అధికారులు మాత్రం స్పందించట్లేదని అన్నారు. మండలాల వ్యాప్తంగా ఒకటవ తరగతి నుండి 7వ తరగతి వరకు పర్మిషన్ తీసుకొని 8, 9, 10 వ తరగతి గదులు ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్య అధికారులకు డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. పాఠశాల బిల్డింగ్స్ అపార్ట్మెంట్ లలో, డబల్ బెడ్ రూమ్ లలో పాఠశాలలు పెట్టుకున్న కూడా విద్య హక్కు చట్టానికి విరుద్ధమని తెలిసినా పర్మిషన్ ఇస్తున్న విద్య అధికారులు. విద్య హక్కు చట్టం ప్రకారం పేద బడుగు బలహీన విద్యార్థులకు 25 శాతం ఉచిత నిర్బంధ విద్య కేటాయించవలసిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు కేటాయించక పోవడం సిగ్గుచేటు అన్నారు. ఒక బ్రాంచ్ పై పర్మిషన్ తీసుకొని కార్పొరేట్ విద్యాసంస్థలు నాలుగు నుండి పది విద్యాసంస్థలు నడుపుతున్న, ప్రైవేట్, కార్పొరేటు విద్యాసంస్థల్లో విద్య హక్కు చటాన్ని పటిష్టంగా అమలు చేయాలని లేనిపక్షంలో విద్య హక్కు చట్టాన్ని అమలు చేసేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.

మల్లన్నను గెలిపించాలని సిపిఐ ప్రచారం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

కొత్తగూడెం, మే 23 (నిఘా న్యూస్): ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న గెలుపుకోసం సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఎల్ఐసి, బ్యాంకులు, విద్యాసంస్థల్లోని గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ప్రచార కరపత్రాలు అందించి మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ గతంలో ఈ నియోజకవర్గం నుంచి గెలిచినా పల్లా రాజేశ్వర్ రెడ్డి పట్టభద్రుల సమస్యలను గాలికి వదిలేసి కేసీఆర్ కు ఊడిగం చేయడంతోనే కాలం వెళ్లదీశాడని, ఆరేళ్ళ పదవిని కట్టబెడితే పదవినుంచి తప్పుకొని ఉప ఎన్నికకు కారణమయ్యాడని విమర్శించారు. రాజధానికే పరిమితమయ్యే బిజెపి అభ్యర్థికి ఓట్లడిగె అర్హత, హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితిలో కమ్యూనిస్టు, కాంగ్రెస్ కలయికనే ప్రజలు కోరుకుంటున్నారని, వారితోనే సమస్యలకు పరిస్కారం లభిస్తుందని పేర్కొన్నారు. బాధ్యతగల పౌరుడిగా అనాదిగా ప్రజలపక్షం వహిస్తూ పాలకులను నిలదీసే సత్తావున్న మల్లన్నను పట్టభద్రులు శాసన మండలికి పంపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, ఫహీమ్, జర్పుల ఉపేందర్, బోయిన విజయకుమార్, మాచర్ల శ్రీనివాస్, సత్యనారాయణ చారి, యూసుఫ్, ధర్మరాజు, పిడుగు శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, ఖయూమ్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నని గెలిపించాలి

మధిర, మే 23 (నిఘా న్యూస్): ఖమ్మం,వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్సీ ఎన్నికల మధిర ఇంచార్జి ఖమ్మం పట్టణ అధ్యక్షులు ఎస్ కే జావిద్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కోరారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న నల్గొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. తీన్మార్ మల్లన్న ను గెలిపించి చట్టసభలలోకి పంపిస్తే నిరుద్యోగ యువతీ, యువకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గడిల పరిపాలనకు వ్యతిరేకంగా కెసిఆర్, కేటీఆర్ లను ముచ్చమటలు పట్టించి గడియ తలుపులు బద్దలు కొట్టే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేసిన ఘనత తీన్మార్ మల్లన్నకే దక్కిందన్నారు. ఇండియా కూటమి బలపరిచిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దార బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలివేరు బుచ్చిరామయ్య కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంపా వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరు వంశీకృష్ణ, యన్నం కోటేశ్వరరావు, ముప్ప వెంకయ్య బాబు, షేక్ జహంగీర్, బిట్రా ఉద్దండయ్య, బోడెపూడి గోపి, తలుపు వెంకటేశ్వర్లు, బోల్లెద్దు రాజేంద్ర, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ రైస్ దిగుమతి లక్ష్యం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, మే 23 (నిఘా న్యూస్): సిఎంఆర్ రైస్ దిగుమతి లక్ష్యం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలోని అరుణాచల శివ రైస్ అండ్ ఫుడ్ ఇండస్ట్రీస్‌ని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. మిల్లు సామర్థ్యం, రోజుకు ఎంత మేర ధాన్యం పట్టేది, ఎంత ధాన్యం నిల్వలు ఉన్నవి, హమాలీలు ఎంత మంది వుంది అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ లో సిఎంఆర్ క్రింద 112 ఏసికేల రైస్ ఇవ్వాల్సి వుండగా, ఇప్పటికి 22 ఏసికే లు అందించారని అధికారులు కలెక్టర్‌కి వివరించారు. జూన్ మాసాంతానికి లక్ష్యం మేర పూర్తిగా సిఎంఆర్ రైస్ అందించాలని, రోజుకు 6 ఎసికే లు అందించాలని కలెక్టర్ మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించారు. సిఎంఆర్ రైస్ లక్ష్యం పూర్తయ్యే వరకు ప్రైవేటు మార్కెట్ కి ఒక్క క్వింటా ఇవ్వకూడదని ఆయన అన్నారు. సామర్థ్యం మేర పూర్తిగా మిల్లు నడిపంచాలని, సరిపోను హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ అందించకుంటే నిబంధనల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, నేలకొండపల్లి తహసీల్దార్ గౌరీశంకర్, రైస్ మిల్ మేనేజింగ్ పాట్నర్ సంతోష్, అధికారులు తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపీ వేణుగోపాల్ రెడ్డి తల్లి మృతికి నివాళి

గుంటూరు, మే 23 (నిఘా న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు రెడ్డిపాలెంలో గురువారం మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి తల్లి మోదుగుల ఆదిలక్ష్మీ దశ దిన కర్మ జరగగా, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొని, ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.

సింహాచల క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

విశాఖపట్నం, మే 23 (నిఘా న్యూస్): విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రానికి గురువారం భక్తులు పోటెత్తారు. వైశాఖ పౌర్ణమి సందర్భంగా అప్పన్న స్వామి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వామి వారికి చందన సమర్పణ పూర్తిచేశారు. తెల్లవారుజామున రెండు గంటలకు స్వామి వారికి మేల్కొలుపు పలికారు. సుప్రభాత సేవలు నిర్వహించి, సుగంధ ద్రవ్యాలు మిళితం చేసి సిద్ధం చేసిన శ్రీ గంధాన్ని స్వామికి సమర్పణ చేశారు. స్వామి వారి నిజరూప దర్శనం కోసం, వైశాఖ పౌర్ణమి ఉత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. వరాహ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు సింహాచలం ఈవో తెలిపారు.

జల్సాల కోసం దొంగతనాలు

చోరీ కేసులో ఆరు ల్యాప్ టాప్ లు, మూడు మొబైల్స్ స్వాధీనం

ద్వారక జోన్ సీఐ శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 23 (నిఘా న్యూస్): చోరీ కేసులో నిందితులు నుంచి ఆరు ల్యాప్ టాప్ లు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నా మని ద్వారకా జోన్ సీఐ సి హెచ్. శ్రీనివాసరావు తెలిపారు ఆయన మాట్లాడుతూ తమిళ నాడుకి చెందిన ఇద్దరు యువకులు గణేష్ శంకర్,మంజునాథన్ మహా రాష్ట్రవిశాఖలో చోరీలు చేసి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నారు వేరు 2021 నుంచి ఇక్కడ నేరాలు చేస్తున్నారు ఇక్కడ15 రోజుల్లో మూడు చోరీలు చేశారు భీమిలి, ఆనందపురం లో కూడా వీరి మీద చోరీ కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు వీరిని వెంకోజీపాలెం జంక్షన్ వద్ద అరెస్ట్ చేశామన్నారు గణేష్ శంకర్ కి భార్య,నలుగురు పిల్లలు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు మీడియా సమావేశం లో ఎంవీపీ స్టేషన్ క్రైమ్ ఎస్ఐ ఎన్.జగదీష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

పెద్దపల్లి, మే 23 (నిఘా న్యూస్): శివరాత్రి రోజు అగ్ని ప్రమాదం వలన మూడు షాపులు దగ్ధమైనాయి. వారికి ఆర్థిక సాయం అందించడానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ద్వారా సేకరించిన మొత్తం ఆర్థిక సహాయాన్ని ముగ్గురు షాపుల యజమానులకు గురువారం వారి షాపులవద్ద (శారదా కంప్లెక్) అందించడం జరిగింది. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ మాట్లాడుతూ ఆర్థిక సాయంఅందించినప్రతిఒక్కవ్యాపారస్తునికిధన్యవాదాలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమల్ కిషోర్ శారద ఉపాధ్యక్షులు మాదురి వినోద్ కుమార్, కోశాధికారి కొమురవెల్లిజయప్రకాష్,మిట్టపల్లి మధునయ్య, హైటెక్ శ్రీనివాస్,కట్ట సదానందం, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే పూజలు

పెబ్బేరు, మే 23 (నిఘా న్యూస్): పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ బూనీలా సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారు ఆశీనులైన రథోత్సవాన్ని లాగుతూ భక్తులతో పాటు ముందుకు కదిలారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా భక్తులు చేపట్టిన భజన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కాసేపు స్వామివారి గీతాలాపనతో భజన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మణికొండలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

మణికొండ, మే 23 (నిఘా న్యూస్): మణికొండ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు మున్సిపల్ అధికారులు అక్రమంగా వెలిసిన నిర్మాణాలను పోలీసు బందోబస్తుతో కూల్చివేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి రోడ్ నెంబర్ 29 లో అనుమతులకు మించి ఉన్న అంతస్తులను గురువారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీలోఅక్రమ నిర్మాణాలను చేపడితే సహించేదిలేదన్నారు. ఈ కూల్చివేతల్లో టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

జాగీర్ మేయర్‌గా ఎన్నిక కానున్న మద్దేల లత గౌడ్

రాజేంద్రనగర్, మే 23 (నిఘా న్యూస్): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ మేయర్ ఎన్నిక శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్ సమక్షంలో నిర్వహించనున్నారు. మేయర్‌గా మద్దేల లతా ప్రేమ్‌గౌడ్ ను కౌన్సిల్ సభ్యులు ఎన్నుకోనున్నారు. గత మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ పై వచ్చిన అవినీతి ఆరోపణలను జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేసి అవిశ్వాస తీర్మానం ద్వారా గద్దె దింపారు. దీంతో మేయర్ పీఠం ఖాళీ అయ్యింది. ఈ నేపథ్యంలో ఈ నెల 24న మేయర్ ను ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. ఈమేరకు శుక్రవారం మేయర్ ను ఎన్నుకోనున్నారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపిన 16 మంది కార్పొరేటర్ లు శుక్రవారం జరగనున్న మేయర్ ఎన్నికలో పాల్గొననున్నారు. కాగా మేయర్ అభ్యర్థి మహిళ కావడంతో కార్పొరేషన్ కు మొదటి మహిళా మేయర్‌గా లతా గౌడ్ నిలువనున్నారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించిన సత్యవాణి

వరంగల్, మే 23 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలో కరీమాబాదులో గురువారం డైరెక్టర్ స్పోర్ట్స్ అఫ్‌అథారిటీ తెలంగాణ వరంగల్ జిల్లా కలెక్టర్ అండ్ చైర్పర్సన్ వరంగల్ జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అధికారి సత్యవాణి అనుమతితో రామస్వామి టెంపుల్ గ్రౌండ్ కరీమాబాద్ లో జరుగుచున్న వేసవి హ్యాండ్‌బాల్ శిక్షణ శిబిరాన్ని వరంగల్ జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి టీవీఎల్ సత్యవాణి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో ఉన్న క్రీడాకారులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండేందుకు ఆటలలో పాల్గొనండి, వేసవిలోశిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కబడ్డీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనాయతుల్లా అక్తర్, కోచ్ అరుణ్, సీనియర్ ప్లేయర్ శ్రవణ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బిఆర్ఎస్

వలిగొండ, మే 23 (నిఘా న్యూస్): వలిగొండ మండలం ప్రొద్దు టూరు గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అకాల వర్షాలతో మొలుకెత్తిన వడ్లను పరిశీలించి తక్షణమే రైతాంగం పండించిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గ్రామమాజీ సర్పంచ్ గరిసె నరసమ్మ గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్ కలుకూరి రాములు కాశమల్ల శేఖర్ నాగిళ్ల యాదగిరి కందారపు సురేష్ జంగయ్య ప్రొద్దుటూరు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై డిపిఓకు బిఎస్పీ ఫిర్యాదు

- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఎంపీఓ,
- కార్యదర్శి పై చర్యలకు డిమాండ్

అబ్దుల్లాపూర్ మెట్, మే 23 (నిఘా న్యూస్): అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని అలాగే అక్రమ నిర్మాణం కూల్చివేయాలని కోరుతూ గురువారం డిస్టిక్ పంచాయతీరాజ్ ఆఫీసర్ (డిపిఓ)సురేష్ మోహన్ కు ఇబ్రహీంపట్నం బిఎస్పి అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్యార మల్లేష్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి గౌరెల్లి గ్రామంలో సర్వే నం 206,191లో పురం బలవంత రెడ్డి అనే వ్యక్తి 600 గజాల స్థలంలో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా పర్మిషన్ తీసుకుని జి ప్లస్ 3 నిర్మాణం చేస్తున్నారని అన్నారు. ఈ అక్రమ నిర్మాణంపై ఎంపీఓ మరియు పంచాయతీ కార్యదర్శికి పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా నిర్మాణదారుని వద్ద లంచాలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని జి ప్లస్ 2 పర్మిషన్ ఇచ్చి జి ప్లస్ 3 అక్రమ నిర్మాణం చేపడుతున్నా పట్టించుకోకుండా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ విషయమై పలుమార్లు ఎంపీఓ దగ్గరకు వెళ్తే గ్రామపంచాయతీకి వచ్చి రికార్డులని తీసుకువచ్చామని పంచాయతీ

కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని చెప్పిన ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శితో కుమ్మక్కై అక్రమ నిర్మాణం చేపడుతున్న వారికి లోలోపల పూర్తిగా సహకరిస్తున్న ఎంపీఓ, కార్యదర్శిపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని బహుజన సమాజ్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనియెడల అన్ని బావ సారుప్య పార్టీలను కలుపుకొని కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు చిత్రం కృష్ణ, యంజాల ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు విత్తనాల కొరత రాకుడదు

నఖిలీ విత్తనాలు అమ్మితే లైసెన్సులు రద్దు

జిల్లా వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్ష

సంగారెడ్డి, మే 23 (నిఘా న్యూస్): రానున్న ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ఎరువులు విత్తనాలు కొరత రాకుండా వ్యవసాయ అధికారులు పటిష్టమైయిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లాలోని వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో ఎరువులు, విత్తనాలు కొరత రాకుండా అవసరమైన అన్ని రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ నకిలీ ఎరువులు విత్తనాలు సరఫరా జరుగకుండా అమ్మకుండా కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీసుల సహకారం తీసుకొని ఎరువులు విత్తన దుకాణాలు విత్తన కంపెనీలను అధికారులు తనిఖీచేయాలని ఎక్కడైనా నఖిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లు సమాచారం అందితే వెంటనే తనిఖీలు నిర్వహించి సంబంధిత దుకాణాల యజమానులపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. జిల్లా లో 55 వేల ఎకరాలల్లో జొన్న పంట వేశారని, ఒక లక్ష మెట్రిక్ టన్నుల, జొన్న పంట దిగుబడి వచ్చే అవకాశం ఉంది. వెంటనే జిల్లాలో జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వేగావంతంగా జొన్నలు కొనుగోలు చేయాలన్నారు. సంగారెడ్డి నారాయణ్ ఖేడ్, జహీరాబాద్ లలో జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి నర్సింహం జిల్లాలోని సహాయ వ్యవసాయ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్న పార్టీలు

స్వతంత్ర ఎమ్మెల్సీ భైరవ బొట్ల శ్రీనివాసరావు

తొర్రూరు, మే 23 (నిఘా న్యూస్): పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని ఖమ్మం నల్గొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి మధిర ప్రముఖ న్యాయవాది భైరవ బొట్ల శ్రీనివాసరావు కోరారు. గురువారం మహబూబాద్ జిల్లా లోని తొర్రూర్, వరంగల్ జిల్లా కోర్టు, బ్యాంకు ఎల్ఐసి తదితర చోట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈనెల 27న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలబడ్డానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లుగా పట్టిపీడిస్తున్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కావాలంటే తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలన్నారు. అవకాశవాదంగా ఉద్యోగాల పేరుతో రాజకీయ పార్టీలు నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్నాయని విమర్శించారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేస్తే మార్పు తప్పకుండా వస్తుందన్నారు. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఉపఎన్నికల్లో 44వ నెంబర్ కు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను గెలిస్తే పరిశ్రమలలో స్థానికులకు

80 శాతం ఉద్యోగ అవకాశాలకు కృషి చేస్తానని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, ప్రభుత్వ టీచర్లకు ప్రమోషన్లు, ట్రాన్స్ పర్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా కృషి చేస్తానని, ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పింఛన్ విధానం, జీవో నెంబర్ 46 రద్దుకు కృషి చేస్తానని, కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులు, పట్టభద్రులైన నిరుద్యోగులకు కనీస భృతి 5 వేల రూపాయలు ప్రతినెల వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.

సంగారెడ్డిలో ఎక్కడి చెత్త అక్కడే..!

సంగారెడ్డి, మే 23 (నిఘా న్యూస్): జిల్లాకే తలమానికం సంగారెడ్డి గ్రేడ్ వన్ మున్సిపాలిటీ ఇక్కడే ఉన్నత అధికారులు కొలువు దీరిన మున్సిపాలిటీ. పేరుకే గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా ప్రఖ్యాతి సాధించింది. దిన దిన పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందు తుందనటంలో సందేహంలేదు. ఇక్కడ నివసించే ప్రజల కష్టాలు బ్రహ్మ దేవుడికి ఎరుక అట్టున్నారు ప్రజలు. మున్సిపాలిటీ 38 వార్డులు ఉన్న ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిల్ సభ్యులు ఉన్న ప్రయోజనం లేదని వాపోతున్నారు. ఉన్నవ బసవన్న ఉన్నాను తిన్నావా బసవన్న అంటున్న కౌన్సిలర్లు. ఏ ఒక్కరోజు బస్తి ప్రజల కష్టాలు పట్టించుకొన్న పాపాన పోలేదని పేర్కొన్నారు. ఎన్నికలు వస్తె తప్ప మరో రోజు కనిపించడం లేదనీ తెలిపారు. బస్తుల్లో ఏనాడు మురికి కలవలు శుభ్రం పరిపించడం దోమల కోసం ఫగింగ్ యంత్రాల బస్తీలో చెత్త రోజుల కామానం ఉన్న పాపాన పోలేదని పేర్కొట్టున్నారు. మున్సిపల్ చైర్మన్ ఉన్న లేని విధంగా ఉందని తెలుపు తున్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎప్పుడు పార్టీలు మారే స్థితి ఉంధి తప్ప మరొకటి లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై ఏనాడు దృష్టి పెట్టలేదని ఏ ఒక్క సమస్య తీర్చలేదని తెలిపారు. ఎండాకాలంలో కనీసం మంచినీరు అందువ్వలేని అసమర్థ కౌన్సిల్ సభ్యులు ఉన్నారని పేర్కొట్టున్నారు. ఈలాంటి వారికి ఎందుకు ఓటు వేశామనితలలు బాధుకొట్టున్నారు . ప్రజలు కల్పించిన అధికారం అడ్డం పెట్టు కొని అడ్డ దిండామైయిన పైరవీలు చేస్తు తమ పబ్బం గడుపుకొను చున్నారు తప్ప మరొకటి లేదనే విమర్శలు అధికంగా వినిపిస్తూన్నాయి. తిన్నావ బసవన్న అంటే తిన్నాను అట్టున్నారు తప్ప ప్రజల సమస్యలు ఏనాడు పట్టించు కోవడం లేదనీ తెలుపు తున్నారు. ప్రజలు కల్పించిన అధికారం దుర్వినియోగం చేస్తున్నారు తప్ప మరొకటి లేదనే విమర్శలు ఉన్నాయి. సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు నిలుస్తున్న మురుగు నీరు 15 రోజులుగా రోడ్ల పైనే ప్రవహిస్తు న్న పట్టించుకొనే నాథుడే లేరని బస్తీలల్లో మొరీలలో మురుగు నీరు పేరుక పోయి రోడ్ల పైకి వచ్చిన ఎవరు పట్టించు కోవడం లేదనీ వాపోతున్న జనం. మున్సిపల్ అధి కారులు ఈ ఏ ఒక్కరోజు బస్తిలలో పర్యవేక్షిం చారు లేదనీ పేర్కొట్టు న్నారు. సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని

11 వార్డు పోతిరెడ్డి పల్లి మున్సిపల్ కార్యాలయం దగ్గర గత పదిహేను రోజులుగా డ్రైనేజీ నీరు లీకేజీ అయ్యి మురుగు నీరు మున్సిపల్ కార్యాలయం ముందు వెళ్లే దారిలో నిల్చి దుర్వాసన వస్తున్న అధికారులు పట్టించు కోవడం లేదనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయానికి పెన్షన్లు ఇతర పనుల మీద స్థానిక ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది అవుతున్న పట్టించుకొని అధికారులు, స్థానిక కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలి కోరుతున్నారు. జిల్లా కలక్టర్ స్పందించి మున్సిపాలిటీ పై దృష్టి సారించాలని కోరారు.

హైకోర్టులో చెవిరెడ్డికి చుక్కెదురు

రీ పోలింగ్ పిటీషన్ కొట్టివేసిన ధర్మాసనం

చంద్రగిరి, మే 23 (నిఘా న్యూస్): చంద్రగిరి నియోజకవర్గంలో పోలింగ్ సందర్భంగా 4 బూత్ లలో రిగ్గింగ్ జరిగిందని ఆరోపిస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఎన్నికల అధికారులు పోలింగ్ నాడు ఎలాంటి అవకతవకలు జరగలేదని నివేదిక సమర్పించంతో చెవిరెడ్డి పిటిషన్ ను ధర్మాసనం కొట్టివేసిందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పేర్కొన్నారు. ఓటమి భయంతో దాడులు చేయించడం, అధికారులను బెదిరించడం, రి పోలింగ్ కోరడం పరిపాటిగా మారిందని ఆయన మండిపడ్డారు. పోలింగ్ సజావుగా జరిగేందుకు ఎన్నికల అధికారులు, పోలీసులు పూర్తి సహాయసహకారాలు అందించారు. చంద్రగిరి నియోజకవర్గంలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి అధికారులకు నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కౌంటింగ్ కూడా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసులు కృషి చేస్తున్నారని వెల్లడించారు.

పెట్రోలు డీజిల్ లూస్ అమ్మకాలపై నిషేధం

కమిషనర్ డా.జె అరుణ

చిత్తూరు, మే 23 (నిఘా న్యూస్): చిత్తూరు నగర పరిధిలో పెట్రోల్ బంకులు, ఇతర దుకాణాల్లో పెట్రోల్ మరియు డీజిల్ లూస్ గా, క్యాన్లు, బాటిళ్లలో విక్రయించవద్దని నగర కమిషనర్ డా. జె అరుణ స్పష్టం చేశారు. రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నగరంలో 21 పెట్రోల్ బంకులకు బుధవారమే నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. బంకుల్లో ఎక్కడ విడిగా బాటిల్లు, క్యాన్లలో పెట్రోల్ మరియు డీజిల్ పట్టరాదని హెచ్చరించారు. నిబంధనలను మీరి నడుచుకుంటే చట్ట ప్రకారం చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. గురువారం నగర పరిధిలోని ఇతర దుకాణాల్లోనూ నగర పాలక రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పెట్రోలు బాటిళ్లు కలిగిన దుకాణాదారులకు నోటీసులు ఇవ్వడంతో పాటు, సదరు పెట్రోల్ బాటిలను స్వాధీనం చేసుకున్నారు. పెట్రోల్, డీజిల్ లను బాటిళ్లలో విక్రయించబోమని సదరు దుకాణదారుల నుంచి డిక్లరేషన్ తీసుకున్నారు. డిక్లరేషన్ అతిక్రమించి పెట్రోల్, డీజిల్ విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మృతి చెందిన వారి నేత్రాలు దానం

తిరుపతి, మే 23 (నిఘా న్యూస్): రుయా ఆసుపత్రి నేత్ర విభాగానికి చనిపోయిన తర్వాత నేత్రలు దానం చేయడానికి ముందు కొస్తున్న వారి కుటుంబ సభ్యులు. గురువారము ఎస్వీ వైద్య కళాశాల,రుయా ఆసుపత్రి లో ఎ.ఆదిలక్ష్మమ్మ చికిత్స పొందుతూ మరణించారు చనిపోయిన ఎ.ఆదిలక్ష్మమ్మ సుమారు 58 సంవత్సరాలు. బద్వేలు గ్రామము, డా వై ఎస్ ఆర్ కడప జిల్లా, ప్రాంతానికి చెందిన వ్యక్తి రుయా ఆస్పత్రి లో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. ఆమె కుమారుడు ఎ.ఎల్లయ్య తమ తల్లి నేత్రాలను దానం చేయడానికి ముందుకు రావడం జరిగినది. రుయా కంటి విభాగము వైద్యులు ఆధ్వర్యంలో ఎ.ఆదిలక్ష్మమ్మ నేత్రాలను సేకరించి నేత్ర విభాగ, నేత్ర నిధి బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగినది. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు .చనిపోయిన వ్యక్తి కుమారుడు ఎ.ఎల్లయ్య సమ్మతితో ఆమె నేత్రాలు తీసుకోవడం జరిగినది. వెంటనే నేత్ర విభాగ టెక్నీషియన్ ఎస్ .రమేష్, నేత్రాలను సేకరించి భద్రపరచడం జరిగినది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న అవయవ దానాల కథనాలను చూసి స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావడం జరుగుతున్నది. తన తదనంతరం అవయవ దానాలకు,నేత్ర దానాలకు, ముందుకు రావడం స్వాగతించవలసిన విషయమని డాక్టర్ చలపతి రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఎస్ .రమేష్,మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర.ఓ.వీర కిరణ్ పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం తుఫానుగా మారే అవకాశం

రెమాల్ గా నామకరణం

విశాఖపట్నం, మే 23 (నిఘా న్యూస్): బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో పలు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తు న్నాయి. అయితే శుక్రవారానికి ఈ అల్పపీడనం వాయుగుండంగా మారనుంది. అలాగే ఈ నెల 25న తుఫానుగా మారే అవకాశం ఉన్నట్లు విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. అంచనా ప్రకారం ఈ వాయుగుండం తుఫానుగా రూపాంతరం చెందితే దీనికి రెమాల్ గా నామకరణం చేశారు. మరోవైపు.. బెంగాల్ తీరంలో 26న తీవ్రమైన తుఫానుగా మారే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ కారణంగా తీర ప్రాంతాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా మోస్తారు వర్షాలు కురుస్తాయని ఇప్పటికే తమిళనాడు, ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయని ఏఎండీ స్పష్టం చేసింది.

ఖిలావనపర్తిలో స్వామివారి బ్రహ్మోత్సవాలు

ధర్మపురి, మే 23 (నిఘా న్యూస్): ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆలయ ఈ.ఓ. కాంతారెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. భక్తులకు అన్ని రకాల సకల సదుపాయాలు ఏర్పాట్లు చేశామని ఈ.ఓ. తెలిపారు. ఈనెల 17 నుండి ప్రారంభమైన ఉత్సవాలు రేపటితో ముగియనున్నాయి. ధర్మారం ఎస్సై సత్యనారాయణ గురువారం స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు,పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది ఉన్నారు.

నియోజకవర్గంలోని ధర్మారం మండలం బొట్లవనపర్తి గ్రామానికి చెందిన బొంగాని హర్దేశ్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా వారి ఇంటికి వెళ్లి భాధితున్ని గ్రామ మాజీ సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు ఆకారి మహేష్ లు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం హర్దేశ్ గౌడ్ కుటుంబానికి తమవంతుగా ఆర్థిక సహాయం అందజేశారు.వారి వెంట దోనూరి చంద్రమౌళి,రెడపాక పోచయ్య, ధారవేని శ్రీనివాస్, దారవేణి ఓదెలు,దారవేణి రాజేశం తదితరులు ఉన్నారు.

-ధర్మపురి, మే 23 (నిఘా న్యూస్):

ధర్మారంలో బుద్ధ జయంతి వేడుకలు

ధర్మపురి, మే 23 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా సేవాదల్ అధ్యక్షుడు,మాజీ ఎంపీటీసీ బొల్లి స్వామి ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం బొల్లి స్వామి మాట్లాడుతూ.. బుద్ధుడి బోధనలు ప్రపంచానికే ఆదర్శం అన్నారు.గౌతమ బుద్ధుడు కరణజన్ముడు,కారుణ్యముని అని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ద్యాగేటి కొమురయ్య,గోనె సత్యం, బైకన మల్లమ్మ,సుందరగిరి పోశెట్టి,బత్తిని గంగయ్య, పాలకుర్తి బుచ్చయ్య,ఏలేటి మహిపాల్ రెడ్డి,నార రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించండి

మాజీ ఎమ్మెల్యే పైళ్ళ రాజశేఖర్ రెడ్డి

భువనగిరి, మే 23 (నిఘా న్యూస్): వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రులు ఎన్నికల్లో భాగంగా గురువారం భువనగిరి పట్టణంలో బ్యాంక్ ఉద్యోగస్తులను డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులను కలిసి బిఆర్ఎస్ ఏనుగుల రాకేష్ రెడ్డి కి తమ మొదటి ప్రాధాన్యత ఓటునువేసిఅత్యధికమెజార్టీతోగెలిపించగలరనిప్రచారం నిర్వహించిన భువనగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ ఇబ్రహీం, పట్టణ అధ్యక్షులు ఎ వి కిరణ్, మండల అధ్యక్షుడు జనగాం పాండు, డాక్టర్జడల అమరేందర్, కొలుపుల అమరేందర్, అనబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య, రచ్చ శ్రీనివాస్, నీల ఓంప్రకాష్ గౌడ్, అజీమ్, పంగరెక్కల స్వామి, సూరజ్, బబ్లూ, సుభాష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు

భువనగిరి, మే 23 (నిఘా న్యూస్): వలిగొండ మండలం ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మినిస్టర్ క్వార్టర్స్ లో భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శాలువతో సన్మానం చేసి పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నడకను దినచర్యలో భాగం చేసుకోవాలి

ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, మే 23 (నిఘా న్యూస్): ఫిటెనెస్ ఉండాలన్నా మానసిక ఒత్తిడిని జయించాలన్నా ప్రతి ఒక్కరు నడకను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు. ఆధునిక జీవన శైలి కారణంగా ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పులు వల్ల ఊబకాయం పెరిగి అనారోగ్యం కొని తెచ్చుకుంటున్నారని ఆయన అన్నారు. గురువారం ఉదయం బైరాగిపట్టెడలోని బాబు జగజ్జీవన్ రావు పార్క్ లో వాకర్స్ తో కలిసి నడిచారు. యువతతో పాటు సీనియర్ సిటిజెన్స్ ఉదయపు నడకలో భాగమైయ్యారు. పలువురు వాకర్స్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును గుర్తు పట్టి ఎంతో అప్యాయంగా పలకరించారు. ఎన్నికల్లో మీరు గెలిచి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని సీనియర్ సిటిజన్స్ ఆరణి శ్రీనివాసులను ఆశ్వీరదించారు. ఎంతో ఉత్సాహంగా నడిచిన ఆరణి శ్రీనివాసులు కాసేపు జిమ్ కూడా చేశారు. అనంతరం బాబు జగజ్జీవన్ రామ్ వాకర్స్ అసోషియేషన్ ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్స్ ను వాకర్స్ కు ఆరణి శ్రీనివాసులు అందించారు. రోజు కనీసం అరగంట పాటు ప్రతి ఒక్కరూ నడవాలని ఆరణి శ్రీనివాసులు కోరారు. నడక వల్ల శారీరకంగానే కాకుండా మానసికంగా ధృడత్వం పొందటం వల్ల రోజువారి కార్యక్రమాలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులువుగా చేసుకోవడం సాధ్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఉదయగిరి రఘు, లీలాకృష్ణమ నాయుడు, జయరాం, చెంగల్రాయలు,గురవయ్య, సుబ్రమణ్యం, రెడ్డయ్య, జమాల్ వల్లి, కుమారస్వామి నాయుడు, వేణు రాయల్, టిడిపి నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య, గాలి నందా, జనసేన నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

దేశమంతా మోడీ వైపే చూస్తుంది

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఖమ్మం, మే 23 (నిఘా న్యూస్): దేశమంతా మోడీ వైపే చూస్తుందని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని,తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు బీజేపీకే ఉందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.గురువారం ఖమ్మం నగరంలో ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ప్రచారంలో భాగంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఖమ్మం జిల్లా ఉద్యమాల ఖిల్లా అని ఇక్కడ ప్రజలు చైతన్యవంతులని, ఎవరికి ఓటు వేయాలో ఆలోచించి తప్పకుండా వేయాలని పట్టభద్రులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా సరిగా అమలు చేయడం లేదని అన్నారు. నిరుద్యోగులను, పట్టభద్రులను, ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడంలో ముందుందన్నారు.గత ప్రభుత్వం పోకడలే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పోతుందని అన్నారు.కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రుణమాఫీ చేయలేదని, ఎకరానికి 15 వేలు ఇవ్వలేదని, కౌలు రైతులకు 15 వేలు పడలేదని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఒకప్పుడు బీజేపీ నాయకులేనని, ప్రజలు అది గుర్తుంచుకోవాలని సూచించారు. దేశమంతా మోడీ రావాలని కోరుకుంటున్నారని, పార్టీ కోసం సిద్ధాంతం కోసం దేశం కోసం నిరంతరం శ్రమిస్తున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండి పది సంవత్సరాలు కూడా నిరుద్యోగ

యువతను మోసం చేసిందని అన్నారు. ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ,బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు, బీజేపీ జిల్లా ఎన్నికల ఇన్చార్జి మారుతిని ధర్మారావు, ఉప్పల శారద, దేవకి వాసుదేవరావు, గెంటాల విద్యాసాగర్ రావు, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డికే తొలి ప్రాధాన్యత ఓటు

డిప్యూటీ మేయర్ హరి శంకర్

వరంగల్, మే 23 (నిఘా న్యూస్): వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఉప ఎన్నికలలో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న విద్యావంతులు ఏనుగుల రాకేష్ రెడ్డిని ఓటు కలిగిన పట్టభద్రులందరూ మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ హరిశంకర్ కోరినారు గురువారం రోజున 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఇండ్లకు వెళ్లి ఓటర్లను అభ్యర్థించినారు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు లేనిపోని ఆశలు పెట్టి అనేక వాగ్దానాలు కురిపించి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని అటువంటి ప్రభుత్వ విధానాలను ఎండగట్టడానికి శాసనమండలిలో ప్రశ్నించడానికి నిస్వార్థపరులు సామాజికవేత్త విద్యావంతులు ఏనుగుల రాకేష్ ని గెలిపించుకున్నట్లయితే నిరుద్యోగ సమస్య నిరుద్యోగ భృతి తో పాటు అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని హరి శంకర్ అన్నారు కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ నేటి ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని గత ప్రభుత్వ విధానాలను నేటి ప్రభుత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని ప్రజలందరూ మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ప్రజల కోరిక మేరకు పట్టభద్రులందరూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓటు వేయాలని ఆయన కోరారు. ప్రచార కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్ కార్యదర్శి వనం కుమార్ నాయకులు కోరే కృష్ణ మరుపల్ల గౌతం కళ్యాణపు వెంకటేశ్వర్లు పోలేపాక రాజన్ బాబు సాదుల రంజిత్ గజ్జి సాంబయ్య గోనె మధు ఎండి ఫరీద్ బొరిశెట్టి లలిత పసునూరి రమేష్ మంద నవీన్ వేల్పుగొండ నర్సింగ్ మరుపల్ల దీక్షిత్ భొరిశెట్టి సదానందం నామాల రాజు తదితరులు పాల్గొన్నారు.

కర్తవ్య దీక్షతో హామీల నెరవేర్పు

రోడ్డు నిర్మాణానికి 6 కోట్లు కేటాయించిన ఎమ్మెల్యే సత్యం

రామడుగు, మే 23 (నిఘా న్యూస్): రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామం నుండి గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామాల మధ్య రోడ్డు గుంతలమయంగా మారి గత కొన్నేళ్లుగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డుకు మరమ్మతులు మాత్రమే చేయించి నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం రామడుగు మండలం తిరుమలపూర్ వద్ద రోడ్డును పరిశీలించారు. అనంతరం రామడుగు మండలం గోపాలరావుపేట నుండి గంగాధర మండలం బూరుగుపల్లి వరకు రోడ్డు నిర్మాణం కోసం 6 కోట్ల నిధులను మంజూరు చేయించారు. దీంతో కొన్నేళ్లుగా గుంతల మయంగా ఉన్న రోడ్డుపై ప్రయాణం చేస్తూ ఇబ్బందులు పడ్డ రెండు మండలాల ప్రజల ఇబ్బందులు తీరనున్నాయి. రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామడుగు ఎంపీపీ జవ్వాజి హరీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్, దేశరాజు పల్లి తాజా మాజీ సర్పంచ్ కోల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, మాజీ ఎంపిటిసి తడగొండ హనుమంతు, మండల ఉపాధ్యక్షుడు కట్ల శంకర్, గ్రామశాఖ అధ్యక్షులు తడగొండ లక్ష్మణ్, తిరుమలపూర్ తాజా మాజీ సర్పంచ్ నర్సయ్య, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యం

- ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపించండి
- జిల్లా కాంగ్రెస్ నాయకులు రఘురాం రెడ్డి



డోర్నకల్, మే 23 (నిఘా న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండపల్లి రఘురాం రెడ్డి అన్నారు, గురువారం డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి గత బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కేసిఆర్ పై పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ నలగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని, బ్యాలెట్ పేపర్ లోని రెండవ వరుసలో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు. ఇందిరమ్మ ఇండ్లు ఆసరా పెన్షన్లు అందించడం జరుగుతుందని మొన్నటి పార్లమెంట్ ఎన్నికలలో ఇచ్చిన రైతు రుణమాఫీ రెండు లక్షల ను ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తారని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని గత పది సంవత్సరాల నుండి ఆనాటి ముఖ్యమంత్రి ఏ ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని ఎలక్షన్ కోడ్ ముగించిన వెంటనే కొత్త రేషన్ కార్డులు అమలు చేస్తారని, పట్టభద్రులు యువత తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మండలానికి సంక్షేమ పథకాలు అభివృద్ధి అందిస్తారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మంచి మెజార్టీతో గెలిపించాలని కొండపల్లి రఘురాం రెడ్డి కోరారు.

ఎర్రబెల్లికి హైకోర్టు నోటీసులు

దేవరుప్పుల, మార్చి 23 (నిఘా న్యూస్): దేవరుప్పుల మండలం, కడవెండి, ధర్మాపురం రెవెన్యూ పరిధిలోని శ్రీ వానకొండయ్య గుట్టపై క్వారీ ఏర్పాటు చేసుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రోహిత్ మినరల్ గ్రానైట్ కంపెనీకి 25 ఏళ్ల పాటు లీజుకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కడవెండి గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపెళ్ళి మహేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వహయంలో శ్రీ వానకొండయ్య గుట్టపై క్వారీ తవ్వకాలకు యంత్రాలనుదింపగా రైతులు,ప్రజలు అడ్డుకొని తిప్పిపంపినందుకు పూజారితో సహా కడవెండికి చెందిన పలువురిపై కేసులు నమోదయ్యాయని,అయితే అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇక్కడి ప్రజల కోరికపై క్వారీ తవ్వకాలను నిలిపివేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేశారని,అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి క్వారీ తవ్వకాలను రద్దుచేస్తామని హామీ ఇచ్చిందని,కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాపై అక్రమంగా కేసులు నమోదు చేయడం,హైకోర్టు నుండి మాకు నోటీసులు జారీ చేయడం సరికాదని,అంతే కాకుండా మాతో పాటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై కూడా నోటీసులు జారీ చేయడం హేమమైన చర్యని జారీ చేసిన నోటీసులను చూపిస్తూ తెలిపారు.ఈ కార్యక్రమంలో సుడిగేలా హనుమంతు,దుబ్బాక రత్నాకర్ రెడ్డి,పెద్ది రవి,రఫెల్ రెడ్డి,యాకన్న,నగేష్,వెంకన్న,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించిన సత్యవాణి

వరంగల్, మే 23 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలో కరీమాబాదులో గురువారం డైరెక్టర్ స్పోర్ట్స్ ఆఫ్ అథారిటీ తెలంగాణ వరంగల్ జిల్లా కలెక్టర్ అండ్ చైర్పర్సన్ వరంగల్ జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అధికారి సత్యవాణి అనుమతితో రామస్వామి టెంపుల్ గ్రౌండ్ కరీమాబాద్ లో జరుగుచున్న వేసవి హ్యాండ్‌బాల్ శిక్షణ శిబిరాన్ని వరంగల్ జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి టీవీఎల్ సత్యవాణి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో ఉన్న క్రీడాకారులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండేందుకు ఆటలలో పాల్గొనండి, వేసవిలోశిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కబడ్డీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనాయతుల్లా అక్తర్, కోచ్ అరుణ్, సీనియర్ ప్లేయర్ శ్రవణ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో...
ఆ ముగ్గురినీ వదిలేశారు

● అమాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపారు : మీడియాతో పులివర్తి నాని

చంద్రగిరి, మే23 (నిఘా న్యూస్): చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, సోదరుడు రఘునాథ్ రెడ్డిలు నాపై హత్యాయత్నం కేసులో సూత్రధారులని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. గురువారం సిట్ విచారణ కోసం ఎస్వి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ కు ఆయన హాజరయ్యారు. డిఎస్పీ రవి మనోహరాచారి, సిఐ మురళీ మోహన్ ఆధ్వర్యంలో గంటకుపైగా విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నాపై దాడి కేసులో అమాయకులపై కేసులు పెట్టారు.

నన్ను చంపాలని చూసింది చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి లేనని స్పష్టం చేశారు. అసలు పాత్రధారులు, సూత్రధారులను వదిలేశారు. 75 మంది టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. నాపై హత్యాయత్నం చేసిన వైసిపి కార్యకర్తలను వదిలేసి..టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. నాకు, నా కుటుంబానికి పోలీసు భద్రత మరింత పెంచాలి.పోలింగ్ సజావుగా జరిగింది. రీపోలింగ్ కు వెళ్ళాల్సిన అవసరం లేదు. కౌంటింగ్ సక్రమంగా నిర్వహించే బాధ్యత అధికారులు తీసుకోవాలని పులివర్తి నాని కోరారు. పోలింగ్ సజావుగా జరిగేందుకు ఎన్నికల అధికారులు, పోలీసులు పూర్తి సహాయ సహకారాలు అందించారు. చంద్రగిరి నియోజకవర్గంలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి అధికారులకు నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పులివర్తి నాని తెలిపారు. కౌంటింగ్ కూడా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసులు కృషి చేస్తున్నారని వెల్లడించారు.

భూసేకరణ పనులు వేగవంతం చేయండి

కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి, మే 23(నిఘా న్యూస్): జిల్లాలో ఆయా విభాగాల కింద చేపడుతున్న భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. భూసేకరణ, ముంపు గ్రామాల పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటుపై గురువారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ వారాంతపు సమీక్ష నిర్వహించారు. భూసేకరణ విషయాలలో అధికారులకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధిత గ్రామాల పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులను సూచించారు. భూసేకరణ, పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు విషయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ కాలువలు, చెరువు కాలువల స్థితిగతులను ముందుగానే తెలుసుకొని అవసరమైన మరమ్మతులు చేసే విధంగా లష్కర్లను పంపించాలని ఇరిగేషన్ అధికారిని ఆదేశించారు. చెరువు కింద ఉన్న భూములు కబ్జా కాకుండా పరిరక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఇరిగేషన్ శాఖకు చేసిందిన ఇంజనీర్లు, భూసేకరణ విభాగం నుండి గోకుల్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల నాంచారమ్మకు... మంత్రి సీతక్క పూజలు

వచ్చి సంవత్సరానికల్లా దేవాలయ అభివృద్ధికి కృషి

ములుగు, మే 23 (నిఘా న్యూస్): జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్ మండలం రామంజాపూర్ గ్రామములో ఎరుకల నాంచారమ్మ దేవతను గురువారం తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మన కట్టుబొట్టూ పూర్వీకులు మనకు ఇచ్చిన ఆచార సంప్రదాయాలని వాటిని ప్రతి ఒక్కరూ కాపాడుకొని సుఖ: సంతోషాలతో నిండు నూరేళ్లు బ్రతకాలని ఆ తల్లిని కోరుకున్నానని అంతేకాకుండా ఎరుకల నాంచారమ్మ తల్లి దీవెనలు ప్రజా ప్రభుత్వానికి ఉండాలని వచ్చే జాతర వరకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆలయ అభివృద్ధి కృషి చేస్తామని మంత్రి సీతక్క గ్రామస్తుల సమక్షంలో అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్,మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీం రైసీ అంతిమ యాత్రలో కిక్కిరిసిన వీధులు

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన అంతిమ యాత్రకు ప్రజలు భారీగా తరలి వచ్చారు.

ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ కమిటీలు రద్దు

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, మే 23 (నిఘా న్యూస్): బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పాటు మొత్తం కమిటీలు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలు (యూత్, మహిళ, బీసీ సెల్,ఎస్సీ సెల్, ఎస్టి సెల్, బిఆర్ఎస్వి, బిఆర్ఎస్ యూత్) కమిటీలు మొత్తం రద్దు చేస్తున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రకటించారు. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు త్వరలోనే నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెల్లడించారు.

మద్యం మత్తులో..
నడిరోడ్డుపై యువతి హల్చల్

నడిరోడ్డుపై చేతిలో బీరు నోట్లో సిగరెట్టు
వాకింగ్ చేస్తున్న సీనియర్ సిటిజన్లపై బూతు పంచాంగం

హైదరాబాద్, మే 23(నిఘా న్యూస్): భావి భారత పౌరులుగా సన్మార్గంలో పయనించి దేశానికి తమ వంతూ సేవలందించాల్సిన యువత చెడు మార్గంలో పయనిస్తుంది. మద్యం, గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువత మంచి చెడు అనే విచక్షణను కోల్పోతుంది. మగ పిల్లలతో పాటు ఆడపిల్లలు సైతం మత్తుకు బానిసలై చెడు మార్గంలో పయనిస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పెద్దలు హెచ్చరించిన యువత ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇదేవిధంగా గురువారం ఉదయం 6 గంటల ప్రాంతంలో నాగోల్ ఫతుల్లాగూడకు కారులో (టీఎస్10 ఎఫ్ హెచ్ ఓ 868) ఓ యువతి యువకుడు వచ్చారు. కారును రోడ్డు మధ్యలో పార్కు చేసిన యువతీ యువకులు ఏమాత్రం భయం లేకుండా బీర్లు తాగుతున్నారు. అదే సమయంలో అటుగా వాకింగ్ చేసుకుంటూ వచ్చిన సీనియర్ సిటిజన్లు ఇక్కడ మద్యం తాగవద్దని, ఇక్కడి నుండి వెళ్లిపొమ్మని మందలించారు. దీనికి ఆగ్రహించిన యువతి సిగరెట్ తాగుతూ మద్యం మత్తులో సీనియర్ సిటిజనులను నానా దుర్భాషలాడుతూ నానా హంగామా సృష్టించింది. ఈ విషయాన్ని ఓ వ్యక్తి సెల్ ఫోన్ ద్వారా పోలీసులకు సమాచారం అందించేందుకు ప్రయత్నించగా, గమనించిన యువతి ఆయన చేతిలోని ఫోను లాక్కునే ప్రయత్నం చేసింది. దీంతో అక్కడివారు యువకుడిని యువతిని బలవంతంగా కారులో కూర్చోబెట్టి అక్కడి నుంచి పంపించి వేశారు. దీనికి ఆగ్రహించిన యువతి యువకుడు కారులోంచి బీరు బాటిల్ రోడ్డుపై పగలగొడుతూ వెళ్లిపోయారు.

నూతన చట్టాలపై పోలీసులకు అవగాహన

నారాయణపేట, మే23 (నిఘా న్యూస్): హైదరాబాద్ డీజీపీ కార్యాలయం నుండి అడిషనల్ డీజీపీ (ట్రైనింగ్స్) అభిలాష్ బిస్త్ నూతన పోలీస్ చట్టాలు, కొత్త క్రిమినల్ చట్టాలు జులై నెల నుండి అమల్లోకి రానున్న సందర్భంగా అన్ని జిల్లాల పోలీసు అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొత్త క్రిమినల్ చట్టాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా నుండి పోలీసు అధికారులు డీఎస్పీలు ఎన్. లింగయ్య, మహేష్ లు, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గరుడ వాహన సేవలో వేణుగోపాలస్వామి

గంభీరావుపేట, మే 23 (నిఘా న్యూస్): గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి గరుడసేవ కన్నుల పండువగ నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల గుండా గరుడసేవ శోభాయాత్ర కొనసాగింది. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు.

జిహెచ్ఎంసిలో కామాంధుడు

- మహిళా పారిశుద్ధ్య కార్మికు రాలిపై లైంగిక దాడి
- ఫోటోలు వీడియోలు తీసి బ్లాక్ మెయిలింగ్
- గాజులరామారం జిహెచ్ఎంసి సర్కిల్ 26 పరిధిలో ఘటన
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

కుత్బుల్లాపూర్, మే 23(నిఘా న్యూస్): కుత్బుల్లాపూర్ గాజులరామారం జిహెచ్ఎంసి సర్కిల్-25 పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఓ ఎస్ఎఫ్ఏ (శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్) కిషన్ తన వద్ద పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. మహిళా కార్మికురాలిపై లైంగిక దాడికి పాల్పడిన ఆ కామాంధుడు ఏకంగా ఆమెను భయపెట్టి కామకలాపాలను వీడియోలు, ఫోటోలు తీసి వాటిని చూపి భయపెట్టాడు. తన మాట వినకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తానని ఆమెను వేధించాడు. ఎస్ఎఫ్ఏ కిషన్ వేధింపులు తారస్థాయికి చేరడంతో భరించలేక సదరు మహిళా అతని మొబైల్ ఫోన్ లో ఉన్న వీడియోలను తమ ఫోన్లకు సెండ్ చేసుకుంది. ఆ తర్వాత వారు ఆ వీడియోలను ఆమెతోటి సిబ్బందితో కలిసి ఉన్నతాధికారులకు పంపించి కామాంధుడి గుట్టును రట్టు చేసింది. ఎస్ఎఫ్ఏ కిషన్ వేధింపులపై ఆధారాలతో సహా బయటపెట్టిన జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు అతనిపై చర్యలు తీసుకోవడం లేదని మహిళా సిబ్బంది ఆరోపిస్తున్నారు. కిషన్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకొని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

బుద్ధుడు చూపిన..
అష్టాంగ మార్గం ఆచరణీయం

బుద్ధవనంలో ఘనంగా 2568వ జయంతి వేడుకలు

నాగార్జునసాగర్, మే 23 (నిఘా న్యూస్): ప్రపంచ మానవాళికి చక్కటి జీవన విధానాన్ని అందించిన గౌతమ బుద్ధుడు గొప్ప దార్శనీయ కుడని ఆయన చూపిన అష్టాంగ మార్గం ఆచరణీయమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె. రమేష్ నాయుడు అన్నారు. నాగార్జునసాగర్ లోని బుద్ధ వనములో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 2568వ బుద్ధ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఆయనతోపాటు కర్ణాటక రాష్ట్రంలోని బైలు కుప్పే, సెర బౌద్ధ ఆరామానికి చెందిన గె షే నవాంగ్ జుంగె, సికింద్రాబాద్ మహాబోధి బుద్ధ విహారం నుండి వచ్చిన శీలం చారో నేతృత్వంలో ముందుగా బుద్ధుని పాదాల వద్ద పాద వందనం సమర్పించిన తర్వాత మహా స్తూపం అంతర్భాగంలోని ఆచార్య నాగార్జున కాంస్య విగ్రహం వద్ద పుష్ప నివాళి అర్పించారు. అనంతరం మహా స్తూపంలోని సమావేశ మందిరంలో బుద్ధ వందనముతో ప్రారంభమైన బుద్ధ జయంతి ఉత్సవ సభకు అధ్యక్షత వహించిన టూరిజం ఎండి రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే బుద్ధవనంలో బుద్ధ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించమన్నారు. గౌతమబుద్ధుని బోధనలు ప్రపంచం మొత్తానికి ఆదర్శనీయ మన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాల యానికి చెందిన చరిత్ర విభాగం పూర్వ అధ్యక్షులు చరిత్రకారిణి ఆచార్య అలోక పరా షేర్ షీ కు బౌద్ధంలో స్నేహం అనే అంశంపై, శాతవాహన విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సర్ ఆచార్య మల్లేష్ సంక శాల బౌద్ధములో సామాజికత అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం బుద్ధ వనం కన్సల్టెంట్ బౌద్ధ పరిశోధకులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి రచించిన బుద్ధుని మొదటి ప్రవచనం, బుద్ధుని చివరి రోజులు పుస్తకాలను విశిష్ట అతిథులు ఆవిష్కరించారు. అనంతరం బుద్ధ వనములో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ వనం ఓఎస్ డి సుధన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి , హోటల్స్ జిఎం నాదన్, నల్లగొండ జిల్లా పర్యాటక అధికారి శివాజీ, విజయ విహార్ మేనేజర్ కిరణ్ మరియు బౌద్ధ అభిమానులు ఈ వేడుకలలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని రక్షించాలి

తహసిల్దార్ కు సిపిఎం నేతల వినతి

అబ్దుల్లాపూర్, మెట్ మే 23 (నిఘా న్యూస్): అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పెద్ద అంబర్ పేట్ గ్రామ సర్వే నెం. 244 ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెలుస్తున్న కట్టడాలను ఆపాలని కోరుతూ గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ రవీందర్ దత్తుకు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ మండలంలో భూముల రేట్లు పెరిగి పోవడంతో పట్టా భూమి, ప్రభుత్వ భూమి అని తేడా లేకుండా ఎక్కడ ఖాళీగా కనపడితే అక్కడ కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. పెద్దఅంబర్ పేట్ లోని సర్వే నెం. 244 ప్రభుత్వ భూమిలో గ్రామస్తులకు అనేకమందికి అసైన్డ్ ఇచ్చారు. ఈ భూమిని రెవెన్యూ వాళ్లు పిఓటి కింద తీసుకున్నారు కావున అక్రమంగా వెళుతున్న కట్టడాలను తొలగించి అర్హులైన పేదలకు గతంలో ఎవరికైతే అసైన్డ్ ఇచ్చారో వారికే తిరిగి భూమి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ. నరసింహ గుండె శివ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన చర్ల డిప్యూటీ తహశీల్దార్ బీరవల్లి

భద్రాద్రి కొత్తగూడెం,మే23(నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం దండుపేట గ్రామానికి చెందిన ఒక రైతు తన వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ ధరణి పాసు పుస్తకం జారీకి సంబంధించిన పని కోసం చర్ల మండల డిప్యూటీతహశీల్దార్ బీరవల్లి భరణిబాబు రూ.20వేలు లంచంగా తీసుకుంటుండగా ఏసిబిఅధికారులు వలపన్ని పట్టుకున్నారు. 2017సంవత్సరములో బూర్గంపాడు డిప్యూటీ తహశీల్దార్ గా పని చేస్తూ 20 వేల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకొని జైలుకు పంపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com